ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 24, మే 2026 16 పేజీలు








# ఆరోగ్యకరమైన జీవితానికి క్రీడలు ఎంతో అవసరం

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**యువత ప్రతిభకు అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం**

**జాబ్ మేళాలో ఎంపికైన 618 మంది అభ్యర్థులకు ప్రావిజనల్ ఆఫర్ లెటర్లు అందజేత**

**కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వస్తేనే విజయాలు సాధిస్తాం**

**99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన యువజన, క్రీడల అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

2లో

ఖమ్మం, మే23, ప్రభాత వార్త : ఆరోగ్యకరమైన జీవితానికి క్రీడలు ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యువజన, క్రీడల అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉద్యోగ సాధన - కనెక్టింగ్ టాలెంట్ విత్ ఆపర్చునిటీస్" కార్యక్రమం జాబ్ మేళా క్రింద ఎంపికైన 618 మంది అభ్యర్థులకు జాబ్‌మేళా ప్రావిజనల్ ఆఫర్ లెటర్లు అందజేశారు.

# వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలగకుండా చూడాలి

**ముందస్తు జాగ్రత్త చర్యలను సత్వరమే తీసుకోవాలి**

**అన్ని ఏరియాల జీఎంలకు సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశం**

కొత్తగూడెం, మే 23 ప్రభాతవార్త: మరో పది రోజుల్లో నైరుతి రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందన్న వాతావరణ సూచనల నేపథ్యంలో వర్షాకాలంలోనూ సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగించడం కోసం సింగరేణి యాజమాన్యం ప్రత్యేక చొరవ తీసుకుంటోంది. వర్షా కాలంలోనూ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును సరఫరా చేయాలన్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఆదేశం మేరకు సింగరేణి సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి శనివారం అన్ని ఏరియాలలోని జనరల్ మేనేజర్లతో కూలంకషంగా సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం సింగరేణి సంస్థ ఉత్పత్తి చేస్తున్న బొగ్గులో 95 బొగ్గు ఓపెన్ కాస్ట్ గనుల నుంచి వస్తోంది.




2లో



# భగీరథుడి ఆశయానికి అధికారుల తూట్లు..

**కోమట్లగూడెంలో ఎనిమిది నెలలుగా మిషన్ భగీరథ పైపుల లీకేజీ**

**రెండు ప్రధాన ప్రాంతాల్లో పగిలిన పైపులు**

**పట్టించుకోని పాలకులు, అధికారులు**

2లో

చింతకాని ప్రభాత వార్త మే 23: ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించి, ప్రజల నీటి కష్టాలను తీర్చాలనే ఉన్నత లక్ష్యంతో రూపుదిద్దు కున్న "మిషన్ భగీరథ" పథకం, క్షేత్రస్థాయి అధికారుల నిర్లక్ష్యం వల్ల కోమట్లగూడెం గ్రామంలో అభాసుపాలవుతోంది.



2లో

# చెక్ పోస్టుల వద్ద నిఘా కట్టుదిట్టం..

**అక్రమ రవాణా జరగకుండా పూర్తిస్థాయిలో కట్టడి..**

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త : అక్రమ రవాణా జరగకుండా పూర్తిస్థాయిలో కట్టడి చేయడానికి చెక్ పోస్టుల వద్ద నిఘా కట్టుదిట్టం చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.శనివారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కల్లూరు డివిజన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..

# విజేత టీముకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే

## అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

*కారేపల్లి మే 23 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిందని రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రభుత్వం అమలు చేయడంతో పాటు రైతు బీమా రైతు భరోసా రుణమాఫీ అమలు చేసిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారుసింగరేణిమండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామంలో గుడిపూడి తిరుమల రావు తల్లి గుడిపూడి వెంకట్ రావమ్మ జ్ఞాపకార్థం 1000 మంది మహిళలకు ఉచిత చీరల పంపిణీ రెండు మండలాల స్థాయి క్రికెట్ పోటీల విజేతలకు ట్రోఫీ మహిళలకు చీరలు శనివారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అందజేశారు. ఫోటో ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించే క్రమంలో ప్రభుత్వం ఆర్థికంగా నష్టం వాటిల్లుతున్న రైతుల ప్రయోజనమే ప్రధాన ఏజెండాగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మొదటిసారిగా ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను నెలకొల్పడం అందరూ హర్షించదగ్గ విషయమన్నారు. రైతులు పండించిన పంటకు సరైన ధరలు అందించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మధ్యవర్తుల బాధలు లేకుండా రైతులకు నేరుగా లాభం చేకూరే విధంగా ఈ కేంద్రం పని చేస్తుందని తెలిపారు. మొక్కజొన్న క్వింటాలుకు మద్దతు ధర రూ.2,400 ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. క్వింటాకు 1000 రూపాయలు అదనంగా ప్రభుత్వం జమ చేసి కొనుగోలు చేస్తుందన్నారు మండలంలో 45 కోట్ల వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్తు సన్న బియ్యం రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు..ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా చూస్తానని తెలిపారుఈ కార్యక్రమంలో తాసీల్దార్ గుడిపూడి తిరుమలరావు సీఐ నూనావత్ సాగర్, ఎస్ఐ బైరు గోపి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడ్డగోడు ఐలయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల మంజుల, సొసైటీ మాజీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, నరసింగు శ్రీనివాసరావు పెదబోయిన ఉమా శంకర్ గ్రామ సర్పంచి ఎల్లయ్య ఆంగోతు మత్రు నాయక్ హనుమంతరావు భూక్యా చిట్టి బాబు వల్లభనేని చంద్రశేఖర్ దుగ్గినేని సత్యనారాయణకంటగాని కమలాకర్కంటగాని కిషోర్భూక్యా విజయ్ లాయర్ నరసింహా మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రంజిత్ కుమార్తదితరులు నాయకులు పాల్గొన్నారు.



# కళ్ళకు గంతలు కట్టి విఓఏల సమ్మె

*తల్లాడ, మే 23, ప్రభాతవార్త*

విఓఏల సమస్యలపై ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ స్థానిక



రింగ్ రోడ్డు సమీపంలో చేస్తున్న సమ్మె శనివారం రెండో రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించి ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలుచేయాలని ప్రభుత్వానికి నోటీసులు అందజేసినా నేటి వరకు సమాచారం ఇవ్వకపోవడం దురదృష్టకరం అన్నారు. ఏన్నో ఏళ్ళ నుండి వెట్టిచాకిరి చేస్తున్నామని, తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని సంఘం నాయకులు ఆరోపించారు. దీక్షా శిబిరాన్ని సిపిఎం కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, పేరసాని వెంకటేశ్వరరావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా విఓఏ లు కళ్ళకు నల్ల రిబ్బన్లు ధరించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వరపర్ల దుర్గ, వెంకటలక్ష్మి, ప్రసన్న, అరుణ, కె. పుష్ప, ఎన్. అనసూర్య, డి. భాను, వి. కళావతి, మాధవి, జయలక్ష్మి, సుజాత, లలిత తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళు, ఉపాధి పనులు నెలాఖరు నాటికి పూర్తి చేయండి

## నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

## అదనపు కలెక్టర్ శ్రీజ హెచ్చరిక

*తల్లాడ, మే 23, ప్రభాతవార్త*

జాతీయ హామీ ఉపాధి పథకం చేపట్టిన పనులు, ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం, లక్ష్యాలను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ విజ్ఞప్తి చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలో జరుగుతున్న పనులు పురోగతిపై పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందికి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉపాధి పనులు నెలాఖరు నాటికి పూర్తి చేయాలని, ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసి, ప్రారంభోత్సవాలు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయితీల్లో పారిశుద్ధ్య పనులు, వీధి దీపాలు, తాగునీటి సరఫరా, వేస్ట్ టూ వెల్త్ సెంటర్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రతి పనికి సంబంధించి ఫోటోలను ఎన్ఎంఎంఎస్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని, సంబంధిత అధికారుల పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీధర్‌రాజు, ఏపిడి చలపతిరావు, ఏఈలు సింధు, అస్మా, ఏపిఓ సీహెచ్. కోటయ్య, ఏపిఎన్ రవికుమార్, పంచాయితీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.




# పండ్ల తోటకు వ్యాపించిన మంటలు...

## ఏడున్నర ఎకరాల పండ్ల తోటలు దగ్ధం...

*లక్ష్మీదేవిపల్లి, మే 23 ప్రభాతవార్త:*



మండలంలోని రేగళ్లకు చెందిన గుగులోత్ రమేష్ బాబు అనే రైతుకు చెందిన 720 ఏడున్నర ఎకరంలో సాగు చేయుచున్న మామిడి, కొబ్బరి, జామ, సీతాఫలం, తోట పూర్తిగా దగ్ధమయ్యాయి. పక్కనే పొలంలో మొక్కజొన్న రైతులు, మొక్కజొన్న విత్తనాలు తీసి మిగిలిన పొట్టును కాల్చి వేసే క్రమంలో అగ్గి భారీ ఎత్తున ఎగిసి పడి పక్క తోటలో ప్రవేశించి తోట మొత్తం దగ్ధం అయ్యింది. పంటతో పాటు డ్రిప్ పైప్ లైన్, పైపులు, పీవీసీ పైప్ లైన్ పూర్తిగా దగ్ధం అయ్యింది, దాదాపు 20 నుండీ 25 లక్ష ల ఆస్థి నష్టం జరగవచ్చు అని అంచనా.

# వడదెబ్బతో శంకరబోయిన వీరయ్య మృతి

## తిరుమలాయపాలెం మండలంలో విషాదం

*తిరుమలాయపాలెం, మే 23 (ప్రభాత వార్త)*



ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన శంకరబోయిన వీరయ్య (63) శనివారం చేను వద్దకు వెళ్లగా వడదెబ్బకు గురై అకాల మరణం చెందారు. తీవ్ర ఎండల కారణంగా అస్వస్థతకు గురైన ఆయన కన్నుమూశారు. వీరయ్య మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. శంకరబోయిన వీరయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ఈ తీరని దుఃఖాన్ని భరించే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని గ్రామస్తులు కోరారు. ఆయన మృతదేహానికి గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు. ప్రస్తుతం నమోదవుతున్న భానుడి భగభగల నేపథ్యంలో రైతులు, కూలీలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

# ఉపాధి పనులను పరిశీలించిన ఏపిడి, ఎంపిడిఓ

*తల్లాడ, మే 23, ప్రభాతవార్త*

తల్లాడలోని చెరువులో జరుగుతున్న ఉపాధి పనులను ఏపిడి చలపతిరావు, ఎంపిడిఓ ఏ. శ్రీధర్‌రాజు, తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, పంచాయితీ కార్యదర్శి ఆర్. హరికృష్ణ తనిఖీ చేశారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా కూలీలు పనిచేస్తుండగా అధికారులు, పని వద్దకు వెళ్ళి కూలీలకు ఏర్పాటు చేసిన వసతులపై కూడా ఆరా తీశారు.






# చోరీ కేసులో ఒకరు అరెస్ట్, సొమ్ము స్వాధీనం

*అశ్వాపురం,ప్రభాతవార్త, మే 23:*

అశ్వాపురం యస్ సి కాలనీకి చెందిన నల్లగట్ల ప్రశాంత్ తమ బంధువుల ఇంటికి వెళ్లిన సమయంలో మే 10 వ తేదీన అతని ఇంట్లో చోరీ జరిగిందని బాధితుడు ఇచ్చిన పిర్యాదు మేరకు ఇట్టి సంఘటన పై సిఐ జి అశోక్ రెడ్డి



వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ కేసులో ఒకరిని అరెస్టు చేసి,దొంగిలించిన సొమ్ము ను స్వాధీనపరచుకున్నారు. సి ఐ అశోక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అశ్వాపురం యస్ సి కాలనీకి చెందిన రాగం అశోక్,ఇసంపల్లి జంపయ్య ఈ చోరీకి పాల్పడ్డారని,శనివారం నిందితుడు రాగం అశోక్ ను అరెస్ట్ చేసి,అతని వద్ద నుండి 35 గ్రాముల బంగారు వస్తువులు,206 గ్రాముల వెండి వస్తువులుస్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.ఈ కేసులో మరో నిందితుడు ఇసంపల్లి జంపయ్య ప్రస్తుతం పరారీలో ఉన్నాడని తెలిపారు.ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ ఊరికి వెళ్లే ముందు విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని, అదేవిధంగా ఇళ్లల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మండల ప్రజలకు సూచించారు.

# వైద్య పరీక్షలకు వెళ్తూ విషాదం..

## ఆటో ప్రమాదంలో ఒకే కుటుంబానికి తీవ్ర గాయాలు

## కొడుకు పరిస్థితి విషమం.. కుటుంబాన్ని కలచివేసిన ఘటన

*బూర్గంపహాడ్, ప్రభాత వార్త:*

ఆరోగ్య సమస్యతో ఆస్పత్రికి వెళ్తున్న ఓ కుటుంబాన్ని విధి మరోసారి దారుణంగా పరీక్షి ంచింది. వైద్య పరీక్షలు చేయించుకునేందుకు బయలుదేరిన తండ్రి, తల్లి, కుమారుడు ప్రయాణిస్తున్న ఆటో అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో ముగ్గురూ తీవ్రంగా గాయపడిన విషాద ఘటన శనివారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని కోయగూడెం సమీపంలో చోటుచేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం.. కరకగూడెంకు చెందిన ఆడెపు సతీష్ గతంలో తలకు శస్త్రచికిత్స చేయించుకుని చిప్ప అమర్చించుకున్నాడు. ఆరోగ్య పరిస్థితిని పరీక్షి ంచుకునేందుకు భార్య స్వప్న, కుమారుడు మనోహర్తో కలిసి భద్రాచలం ప్రైవేట్ ఆస్పత్రికి ఆటోలో బయలుదేరాడు.కోయగూడెం సమీపానికి రాగానే ఎదురుగా వచ్చిన వాహనాన్ని తప్పించబోయిన డ్రైవర్ ఆటోపై నియంత్రణ కోల్పోయి రహదారి పక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ముగ్గురూ తీవ్రంగా గాయపడగా, స్థానికులు వెంటనే స్పందించి అంబులెన్స్ ద్వారా ఆస్పత్రికి తరలించారు.సతీష్, స్వప్నలకు భద్రాచలంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతుండగా, కుమారుడు మనోహర్ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.ఇప్పటికే ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న సతీష్ మరోసారి ప్రమాదానికి గురికావడం, అదే సమయంలో భార్య, కుమారుడు కూడా గాయపడటం కుటుంబ సభ్యులను తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. "ఆస్పత్రికి ఆరోగ్యం కోసం వెళ్తే ప్రమాదం ఎదురైంది" అంటూ గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన ఖమ్మం ఎంపీ

**కారేపల్లి,మే 23 ప్రభాతవార్త**

అన్ని వర్గాల ప్రజల ఆరోగ్య భద్రత విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు.శనివారం సింగరేణి మండలంలోని 12 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా సుమారు రూ రెండు లక్షల 64 వేల రూపాయల



చెక్కులను ఎంపీ కార్యాలయంలో పంపిణీ చేశారు. కారేపల్లి గ్రామానికి చెందిన మేకల పద్మకు రూ.22 వేలు,జగ్గాని మంజులకు రూ.23 వేలు,తురక రమణకు 21వెయ్యి,హక్కుల లక్షీ మ్మకి 22వేలు చెప్పనా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం రేవంత్ రెడ్డి నిలిచారని అన్నారు. సొంత ఇంటి కల నెరవేర్చాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని జూన్ రెండవ తేదీన నిర్మాణం పూర్తి చేసిన లక్షలాది ఇళ్లలో గృహప్రవేశ కార్యక్రమం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఇమ్మడి తిరుపతిరావు,మల్లెల నాగేశ్వరరావు,సంతోష్,శ్రీను, తురక రాంబాబు పాల్గొన్నారు

## జోగ్గూడెం లో ఆంజనేయ స్వామి గుడి పునర్నిర్మాణం

### కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మల్లి బాబు యాదవ్, షేక్ పతే మహమ్మద్, ఏపూరి మహేందర్ కుమార్

**కామేపల్లి, మే 23 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామంలో పురాతన ఆంజనేయ స్వామి గుడి కి ర హదారి సౌకర్యం లేక, రోడ్డుకు దిగువన ఉండడం వలన భక్తులు



అసౌకర్యానికి గురువుతున్నందున తిరిగి గుడిని పైకి లేపి,నూతన కట్టడాలతో పునరుద్ధరణ కా ర్యక్రమం చేపట్టడం జరిగింది.శనివారం సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన గుడి పునరుద్ధరణ కార్యక్రమం లో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్,రాయల ఉపేందర్ పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్ర మంలో సర్పంచ్ భూక్యా సైదమ్మ లక్ష్మణ్, ఉప సర్పంచ్ జర్పల అనిత గణేష్,మాజీ ఎంపీపీ జరపల లక్ష్మణ్ నాయక్,గ్రామ పెద్దలు హట్కర్ శంకర్,బట్టు శంకర్, జరపల రామోజీ, ఇస్లావత్ సామ్య, జర్పల రాము,జర్పల చంద్రు,జర్పల బాలాజీ, రాజేష్, భీముడు,జర్పల మోతిలాల్ పాల్గొన్నారు.

## చెడే కోటేశ్వరరావుకు నివాళులర్పించినల్లమోతు లక్ష్మయ్య, దమ్మాలపాటి సత్యనారాయణ

**కామేపల్లి, మే 23 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామం లో చెడే కోటేశ్వరావు (95) శనివా రం మృతి చెందారు.వారి మృతదేహంపై పెంజరమడుగు మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య,ఖమ్మం డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్



దమ్మాలపాటి సత్యనారాయణ తదితరులు పూలమాలవేసి నివాళుల ర్పించారు.కోటేశ్వరరావు మృతి పట్ల సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## పంచాయతీ ఎన్నికల వాగ్దానం అమలు కు గరిడేపల్లి సర్పంచ్ శ్రీకారం

### మృతుని కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేత

**కామేపల్లి, మే 23 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం గరిడేపల్లి సర్పంచ్ ధరావత్ కంసలి పంచాయతీ ఎన్నికల వాగ్దానం అమలు కు శనివారం శ్రీకారం చుట్టారు.గ్రామంలో నిరు పేదలు మరణిస్తే వారి అంత్యక్రియలకు రూ.5000 ఆర్థిక సాయం అందజేస్తానని ఎన్నికల ప్రచార కార్యక్రమంలో వాగ్దానం చేశారు.అట్టి వా గ్దానం అమలు ను ప్రారంభించారు.అందులో భాగంగానే గ్రామంలో అకాల మరణం చెందిన భూక్య కృష్ణ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.అతని అంత్యక్రియల నిమిత్తం సర్పంచ్ కంసేలి రూ. 5 వేలు వారి కుటుంబ సభ్యు లకు ఆర్థిక సాయం గా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు మెంబర్ లు ,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం క్రింద ప్రతిపాదనలు ఆహ్వానం

**- గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి**

**- గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, సమాన సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం**

**- మే 30 సాయంత్రం 5 గంటలలోగా దరఖాస్తులు సమర్పించాలి**

**- బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం క్రింద ప్రైవేట్ పాఠశాలల నుండి దరఖాస్తులు ఆహ్వానం**

**ఖమ్మం విద్యా విభాగం మే23, ప్రభాతవార్త:**

3వ తరగతి నుండి 8వ తరగతిలో గిరిజన బాలురు, బాలికలను చేర్చుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వ బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం క్రింద 202627 విద్యా సంవత్సరానికి ఖమ్మం జిల్లాలోని ప్రసిద్ధ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ హై స్కూళ్ల నుండి ప్రతిపాదనలు ఆహ్వానిస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. విజయలక్ష్మి మ్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పథకం క్రింద ఎంపికకు దరఖాస్తు చేసుకునే పాఠశాలలు మంచి ప్రతిష్ట కలిగి ఉండటంతో పాటు సహపాఠ్య, పాఠ్యేతర కార్యక్రమాలలో జిల్లా/రాష్ట్ర స్థాయి విజయాలు సాధించి, నాణ్యమైన విద్య అందిస్తున్న గుర్తింపు కలిగి ఉండాలని తెలిపారు.గత ఐదేళ్లుగా నిరంతరంగా 7వ, 10వ తరగతి పరీక్షల్లో 90 శాతం కంటే ఎక్కువ ఉత్తీర్ణతతో పాటు కనీసం 50 శాతం ఫస్ట్ క్లాస్ ఫలితాలు నమోదు చేసి ఉండాలని పేర్కొన్నారు. పాఠశాలలో తరగతి గదులు, డార్మిటరీలు, హాస్టళ్లు, ఇండోర్, అవుట్‌డోర్ క్రీడా సదుపాయాలు, ప్రయోగశాలలు, లైబ్రరీ, ఫర్నిచర్, ఆటస్థలాలు తదితర తగిన మౌలిక సదుపాయాలు ఉండాలని తెలిపారు.పాఠశాల, హాస్టల్ భవనాలకు ధృవీకరించిన భవన ప్రణాళిక (సర్టిఫైడ్ ప్లాన్) తప్పని సరిగా ఉండాలని పేర్కొన్నారు.విద్యార్థులకు సరైన వైద్య సేవలు అందించేందుకు తగిన వైద్య సదుపాయాలు కలిగి ఉండాలని తెలిపారు. తరగతి గదులు, హాస్టల్ భవనాలు అనుబంధ సదుపాయాలన్నీ ఆర్‌సీసీ పైకప్పుతో, మంచి ఫ్లోరింగ్, తగిన గాలి వెలుతురు కలిగి ఉండాలని,విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తగిన స్థలం ఉండాలని చెప్పారు.విద్యాశాఖ/సీబీఎస్ఈ నిర్దేశించిన నమూనా ప్రకారం తగిన సంఖ్యలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉండాలని తెలిపారు. కనీసం 50 శాతం బోధనా సిబ్బంది మూడు సంవత్సరాలకు పైగా అదే విద్యాసంస్థలో పనిచేస్తున్న శాశ్వత ఉద్యోగులుగా ఉండాలని పేర్కొన్నారు.పాఠశాలకు సంబంధిత అధికారుల నుండి తాజా గుర్తింపు, అనుబంధం తప్పనిసరిగా ఉండాలని, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకానికి ఎంపిక పరిగణనలోకి రావడానికి కనీసం ఐదేళ్లుగా గుర్తింపు పొందిన పాఠశాలగా కొనసాగి ఉండాలని తెలిపారు.గిరిజన విద్యార్థులకు వసతి, భోజనం ఇతర సదుపాయాలు పాఠశాలలోని ఇతర విద్యార్థులకు కల్పించే విధంగానే సమానంగా అందించాలని, ఎటువంటి వివక్ష చూపరాదని స్పష్టం చేశారు.ప్రతి గిరిజన విద్యార్థికి సంవత్సరానికి 42 వేలు చొప్పున ప్రభుత్వ ఆమోదిత బడ్జెట్ మేరకు ఆన్‌లైన్ ద్వారా పాఠశాలకు చెల్లించబడుతుందని తెలిపారు. ఈ మొత్తంలో బోర్డింగ్, లాడ్జింగ్, ట్యూషన్ ఫీజులు, సహపాఠ్య కార్యక్రమాలు, యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, ఇతర రెసిడెన్షియల్ విద్యార్థులకు సాధారణంగా అందించే అన్ని సదుపాయాల వ్యయాలు ఉంటాయని పేర్కొన్నారు.ఎంపికైన పాఠశాలలకు గిరిజన విద్యార్థులను జిల్లా స్థాయి కమిటీ ద్వారా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పై అర్హతలు కలిగిన పాఠశాల యాజమాన్యాలు ఖమ్మం కలెక్టరేట్ లోని ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమం శాఖ కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు ఫారాలను పొంది తిరిగి మే 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా సమర్పించాలని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. విజయలక్ష్మి మ్మ ఆ ప్రకటనలో తెలిపారు.

## కూరపాటి వెంకటనారాయణ కు ఘన సన్మానం

**వరంగల్ సిటి మే23 ప్రభాతవార్త**

తెలంగాణ ఉద్యమ కారుడు,తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కూరపాటి వెంకట్ నారాయణ ను తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక నాయకులు ఘనంగా సన్మానించారు.తెలంగాణ ఉద్యమ నిర్మాత,



అలుపెరుగని ఉద్యమకారులు ప్రొఫెసర్ డాక్టర్ కూరపాటి వెంకట్ నారాయణ అన్నారు.నూతనంగా తెలుగు అకాడమీ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వంచే నియమితులైన సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఆధ్వర్యంలో ఉద్యమకారులు వారిని మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసారు. అనంతరం రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి మాట్లాడుతూ ఉద్యమ తొలి కాలం నుండి ప్రొఫెసర్ లు కొత్తపల్లి జయ శంకర్,బియ్యాల జనార్ధన్,గద్దర్,కాళోజీ నారాయణ రావు,భూపతి కృష్ణమూర్తి లతో తెలంగాణ ఆకాంక్షల కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి వెంకట్ నారాయణ సార్ అని కొనియాడారు.తెలుగు అకాడమీ చైర్మన్ పదవి దక్కడం ఉద్యమకారులందరికీ గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు.ప్రస్తుతం ప్రభుత్వంలో అధికారిక పదవిలో కొనసాగుతున్న అతను దౌత్యకారునిగా వ్యవహరిస్తూ,తొలి నుండి రాష్ట్రం కోసం పోరాడిన తెలంగాణ ఉద్యమకారులకు అన్ని విధాలా న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారుల డిమాండ్ల పరిష్కారం కొరకు ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని వారు కోరారు.కూరపాటి వెంకటనారాయణ ను సన్మానించిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ముఖ్య నాయకులు డాక్టర్ కేడల ప్రసాద్,ఐతం నగేష్,రుద్రోజు నవీన్,నవరత్న ఆనంద్ గౌడ్,సయ్యద్ గౌస్,ఎండి అస్లాం,మఎండి ఆజి,అంకుష్ వా ఆలి,రామ్ కుమార్, జి. రవీందర్,టి.మార్కండేయ, స్వర్ణలత,దేవి,పద్మ,జన్ను భాగ్య,బొల్లు లక్షి మ్మ,జి స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**వరంగల్ సిటి మే23 ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ బొల్లికుంట గ్రామంలో రూ.60 లక్షల నిధులతో చేపడుతున్న కూడలి



అభివృద్ధి పనులు, సీసీ రోడ్లు,మురుగు కాలువల నిర్మాణ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,హన్మకొండ జిల్లాకలెక్టర్,ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్,జీడబ్ల్యూఎంసీ మాజీ మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పట్టణాల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులను శాలువాలతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు,సంబంధిత శాఖ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 8నుంచి ఎంబీఏ-4సెమిస్టర్ పరీక్షలు

**ఎడ్యుకేషన్ కేయూ, మే 23 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయ ఎంబీఏ-4 సెమిస్టర్ (రెగ్యులర్, ఇమ్ప్రూవ్‌మెంట్, ఎక్స్ విద్యార్థులు) పరీక్షల టైంటేబుల్‌ను పరీక్షల నియంత్రణఅధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అదనపు పరిక్షల నియంత్రణ అధికారి డాక్టర్ అసిం ఇక్బాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 8నుంచి ప్రారంభమై 20వ తేదీతో మధ్య ప్రతీరోజు మధ్యాహ్నం 2గంటల నుంచి 5 గంటల మధ్య జరుగుతాయని, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ చూడవచ్చునని వారు ప్రకటన ద్వారా తెలిపారు.

# మొగరాలగుప్పలో ముగిసిన "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం

**ములకలపల్లి, మే 23 ప్రభాతవార్త :**

పరిశోధనలు కేవలం ప్రయోగశాలలకే పరిమితం కాకుండా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నేరుగా రైతుల పొలాల్లోకి తీసుకురావడమే 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె.హేమంత కుమార్ పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం (అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల), ములకలపల్లి వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మూకమామిడి గ్రామపంచాయతీ పరిధిలోని మొగరాలగుప్పలో జరిగిన ఈ కార్యక్రమ ముగింపు సదస్సు శనివారం విజయవంతంగా ముగిసింది. స్థానిక సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి ్మ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జె.హేమంత కుమార్ మాట్లాడుతూ, రైతులు కేవలం ఒకే రకమైన సంప్రదాయ పంటలపై ఆధారపడకుండా, అధిక లాభాలనిచ్చే ఆయిల్ పామ్, మిరప, పప్పుధాన్యాలు (అపరాలు) వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు. విచక్షణారహితంగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని తగ్గించి, పెట్టుబడి ఖర్చులతో పాటు భూసారాన్ని కాపాడుకోవడమే లక్ష ్యంగా పెట్టుకోవాలన్నారు. పంట సమస్యల పరిష్కారానికి అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. అనంతరం సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి ్మ మాట్లాడుతూ, రైతులు పొలాల్లో యూరియా వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువుల వైపు మళ్లాలని కోరారు. సేంద్రియ పద్ధతుల ద్వారా భూసారం పెరగడమే కాకుండా నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. గ్రామ రైతాంగానికి ఎంతో ఉపయోగకరమైన ఈ సదస్సును తమ పంచాయతీలో నిర్వహించి, విలువైన సలహాలు అందించినందుకు అధికారులకు, శాస్త్రవేత్తలకు ఆమె గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన సబ్సిడీ విత్తనాలు, వ్యవసాయ పరికరాల పంపిణీని



మరింత వేగవంతం చేస్తున్నామని ప్రకటించారు. రైతులందరూ తప్పనిసరిగా తమ పంట పొలాల్లో భూసార పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే, లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలని, కొన్న వెంటనే రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాహుల్, రజనీకాంత్, రమేష్, టెక్నికల్ అసిస్టెంట్ తాటి సత్యం, వార్డు సభ్యులు రాజ్ కుమార్, పావని, మంగమ్మ, శ్రీ కృష్ణ, ఆరోగ్య శాఖ సిబ్బందితో పాటు స్థానిక రైతులు కీసరి వెంకట్రావు, పాయం రాజులు, రవ్వ బోడప్ప, కోర్సా పాపారావు, భూక్య బాలు, గుగ్గులోతు రవి, పాయం ముత్తయ్య, పెద్ద సంఖ్యలో రైతులు, గ్రామీణ యువకులు పాల్గొన్నారు.



# వైభవంగా బీరప్ప కామరాతి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు

**- కురమకులస్తుల ఆరాధ్య దేవతలకు భక్తిశ్రద్ధలతో పూజలు**

**అన్నపురెడ్డిపల్లి, మే 23,ప్రభాతవార్త:**









కురమ కులస్తుల ఆరాధ్య దైవమైన బీరప్ప,కామరతి దేవాలయ వార్షికోత్సవ వేడుకలను రాజాపురం గ్రామంలో అత్యంత వైభవంగా శనివారం జరుపుకున్నారు. గత సంవత్సరం రాజాపురం గ్రామంలో నూతన ఆలయంను రాజపురం గ్రామంలో ఎంతో సుందరప్రాయంగా నిర్మించుకున్న ఆలయంలో విగ్రహ ప్రతిష్ట చేసి మహా జాతరను నిర్వహించారు. ఆలయాన్ని నిర్మాణం నిర్మించుకున్న సంవత్సరం తొలి వార్షికోత్సవ పండుగను కురమ కులస్తులు ఆనందోత్సవాలతో నిర్వహించుకున్నారు. వేకువ జామున మొదలుకొని ఆలయంలో మామిడి తోరణాలు కట్టి. అర్చకులుతో దేవాలయంలో హోమం,అభిషేకాలు జరిపించారు.ప్రతి కురుమ ఇంటి నుండి ఆడబిడ్డలు బోనం ఎత్తుకొని డోలు వాయిద్యాలతో ఆలయం వద్దకు చేరుకొని బోనం సమర్పించి.ప్రత్యేక పూజలు చేశారు.అనంతర మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి సుమారు 300 మందికి అన్నదానం చేశారు.ఈ వార్షికోత్సవ పూజా కార్యక్రమంలో దండి రాము,చింతల కేశవులు, సత్యం,సానిక శ్రీను, శుసి, చక్రధర్, ఎసుబాబు, సుధాకర్, అప్పయ్య, శ్రీను, సులోచన, రజిత, శ్రావణి, వెంకటకుమారి, సీత, నాగమణి, రంజిత, గణేష్, వెంకటనరసమ్మ, వెంకటేశ్వరావు, చెన్న కేశవలు తదితర భక్తులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ కార్యదర్శుల బదిలీలు

**కొత్తగూడెం, మే 23 ప్రభాతవార్త:**



జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి విధ్యాచందన అధ్వర్యంలో శనివారం జిల్లాలోని పంచాయతీ కార్యదర్శుల సాదారణ బదిలీలు ప్రశాంతంగా ముగిసాయి. ఈ బదిలీలలో మొత్త 131 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో గ్రేడ్ 1 కార్యదర్శులు ఇద్దరు, గ్రేడ్ 2 కార్యదర్శులు నలుగురు, గ్రేడ్ 3 కార్యదర్శులు నలుగురు, గ్రేడ్4 కార్యదర్శులు 121 మందికి మొత్తంగా 131 మంది కార్యదర్శులను వారు కోరుకున్న స్థానాలకు బదిలీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి సుదీర్ కుమార్, డిఆర్డిఏ ఏపీఓ శ్రీనివాస రావు, ఏపీడీ రమణారావు, ఏవీఓ సునీల్ కుమార్, జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది విజయ్, విక్రమ్, ఫరూక్, దుర్గా ప్రసాద్, కార్యదర్శుల సంఘ భాద్యులు వంశీ, సతీష్ ,కిరణ్ తదితరలు పాల్గొన్నారు.




# ఘనంగా వాతాడి దుర్గా రమేష్ 14వ వర్ధంతి సభ

**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) డివిజన్ కార్యాలయంలో మాజీ ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, సిపిఐ నాయకులు వాతాడి దుర్గా రమేష్ 14వ వర్ధంతి సభ శనివారం ఘనంగా జరిగింది. ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, డివిజన్ కార్యదర్శి కల్లూరు వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని, దుర్గా రమేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కల్లూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... భద్రాచలం డివిజన్‌లో సిపిఐ పార్టీ ఎదుగుదలకు, బలోపేతానికి దుర్గా రమేష్ చేసిన కృషి అమోఘమైనదన్నారు. గిరిజన గ్రామాల్లో తిరుగుతూ తనకంటూ పార్టీ కార్యకర్తల్లో, ప్రజల్లో ఆయన చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. ముఖ్యంగా వ్యవసాయ కార్మిక సంఘాల్లో చురుగ్గా పనిచేస్తూ పార్టీ విస్తరణకు నిరంతరం శ్రమించారని గుర్తుచేశారు. దుర్గా రమేష్ భౌతికంగా మన మధ్య లేకపోవడం పార్టీకి ఇప్పటికీ తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రస్తుత ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు, కార్యకర్తలు, కార్మిక సంఘాల ప్రతినిధులు కష్టపడి పనిచేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో సిపిఐ పట్టణ సీనియర్ నాయకులు వాతాడి దుర్గారావు, భాస్కరరావు, మారెడ్డి శివాజీ, నరసింహమూర్తి, బచ్చు శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే ఏఐవైఎఫ్ పట్టణ నాయకులు సాధనపల్లి సతీష్, కొక్కిరేణి అశోక్ కుమార్, నారపొంగు యేసు, పసుపులేటి సాయి, కుమారి, మహమ్మద్ వలి, దాసరి శేఖర్, సీతారామరాజు, నాగేంద్ర, కృష్ణయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# నేటి విద్యార్థులే భవిష్యత్ తరాలకు పునాది

**- షాదిక్ అహ్మద్**



**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:** నేటి విద్యార్థులే భవిష్యత్ తరాలకు బలమైన పునాదులని జమాతే ఇస్లామి హింద్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు షాదిక్ అహ్మద్ పేర్కొన్నారు. భద్రాచలం, సారపాక జమాతే ఇస్లామి హింద్ శాఖలు, స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ( ఎస్ ఐ ఓ) సంయుక్త ఆధ్వర్యంలో భద్రాచలం జామా మసీదు నందు మే 20 నుంచి 22 వరకు విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మూడు రోజుల ఉచిత సమ్మర్ రెసిడెన్షియల్ క్యాంప్ శుక్రవారంతో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సభలో రాష్ట్ర ఉపాధ్యక్షులు షాదిక్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మానవ జీవితానికి నైతిక విలువలు, ధార్మిక జీవనం అత్యంత కీలకమైనవని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత సమాజంలో యువత, విద్యార్థులు దారి తప్పకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా గంజాయి, మద్యం వంటి మాదకద్రవ్యాల ప్రభావం, స్మార్ట్‌ఫోన్ల మితిమీరిన వాడకం వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు ఈ క్యాంప్‌లో ప్రత్యేక సెమినార్ల ద్వారా అవగాహన కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, తల్లిదండ్రుల పట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉండాలని, నైతిక విలువలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ముగింపు కార్యక్రమంలో జమాతే ఇస్లామి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాధిక్ అహ్మద్, జిల్లా అధ్యక్షులు తజ్జుద్దీన్, షరీఫ్, భద్రాచలం జమాత్ అమీరే ముఖామి మునాఫ్, సారపాక అమీరే ముఖామి జహీర్, ఎస్ఐఓ పట్టణ శాఖ ప్రతినిధి అసదుల్లా, ఎస్ఐఓ రాష్ట్ర శాఖ అధ్యక్ష, కార్యదర్శులు, జమాత్ కార్యకర్తలు మరియు భద్రాచలంలోని అన్ని మసీదు కమిటీల బాధ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# డాక్టర్ రాజశేఖర్‌కు హెల్త్ కేర్ ఎక్సలెన్స్ అవార్డు

**- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు స్వీకరణ**




మధిర మే 23 ప్రభాతవార్త : మధిర పట్టణానికి చెందిన హైదరాబాదులో వైద్య సేవలను అందిస్తున్న డాక్టర్ కోన రాజశేఖర్ కు హెల్త్ కేర్ ఎక్సలెంట్ అవార్డు దక్కింది. ప్రముఖ న్యూస్ ఛానల్ జి న్యూస్ సంస్థ వైద్యరంగంలో విశిష్ట సేవలను సామాజిక దృక్పథంతో నిర్వహిస్తున్న వారికి ఇచ్చే ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ మేరకు శనివారం హైదరాబాదులో సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును ఆయనకు అందజేసి ఘనంగా సన్మానించారు. ఉద్భవ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత గా వైద్య వృత్తిలో అత్యున్నతమైన ప్రమాణాలను పాటిస్తూ రోగులకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా వైద్యులు కోన రాజశేఖర్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా నిర్వహణ సంస్థ ప్రస్తుతించింది. హెల్త్ కేర్ ఎక్సెన్స్ అవార్డు అందుకున్న డా. కోనా రాజశేఖర్ను బంధుమిత్రులు మధిర ప్రజలు అభినందించారు.

# డీలర్లు చట్ట పరిధిలో అమ్మకాలు నిర్వహించాలి

**- ఇన్పుట్ డీలర్ల సమావేశంలో రూరల్ సీఐ ఏ డి ఏ**



మధిర మే 23 ప్రభాతవార్త: డీలర్లు అందరూ విత్తన పురుగుమందులు ఎరువుల చట్ట పరిధిలకు లోబడి వ్యాపారం చేయాలని మధిర రూరల్ సీఐ డి మధు, ఏడిఏ విజయచంద్ర డీలర్లకు సూచించారు. మధిర రైతు వేదికలో శనివారం మధిర ఎర్రుపాలెం మండలాల ఇన్పుట్ డీలర్లకు సమావేశం నిర్వహించారు. వర్షకాలం సమీపిస్తున్న సందర్భంగా డీలర్లు అందరూ విత్తనాలను మంచి కంపెనీల నుంచి తెప్పించి రైతులకు అమ్మాలని దానికి సంబంధించిన ఇన్వాయిసులు ప్రిన్సిపాల్ సర్టిఫికెట్లు మరియు గ్రో అవుట్ రిజల్ట్స్ దగ్గర పెట్టుకోవాలని స్టాక్ రిజిస్టర్ లను ప్రతిరోజు అప్డేట్ చేయాలని డీలర్లకు సూచించారు. రైతుల ప్రయోజనార్థం రైతులకు అమ్మేటువంటి విత్తనాల గుణగణాలను రైతులకు వివరించాలని మరియు రైతులకు సరియైన రీతిలో గైడెన్స్ ఇవ్వాలని కోరారు. ప్రతి నెల 5వ తారీఖున ఫ్యామిలీలో విత్తన స్టాక్ రిపోర్టును అప్డేట్ చేయాలని ఏ డి ఏ డీలర్లకు ఆదేశించారు. ఎరువులకు సంబంధించిన ఓ ఫార్ములను లైసెన్స్ లో పొందుపరచుకోవాలని మరియు పురుగుమందులకు సంబంధించిన ప్రిన్సిపాల్ సర్టిఫికెట్లు లైసెన్స్ లో పొందుపరచుకోవాలని డీలర్లను ఆదేశించారు. ఎక్స్పైర్ స్టాక్ ఉన్నట్లయితే సపరేట్గా ఉంచి ఎక్స్పైర్ స్టాక్ నాట్ ఫర్ సేల్ అని బోర్డు పెట్టాలని డీలర్లకు సూచించారు. లైసెన్సులను కనిపించే విధంగా డిస్ప్లే చేయాలని మరియు స్టాక్ బోర్డులను ప్రతిరోజు అప్డేట్ చేయాలని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎరువులను పురుగుమందులను మాత్రమే సరఫరా చేయాలని ఎవరైనా నిబంధనలను అతిక్రమించినట్లయితే వారి మీద చర్యలు తీసుకోబడుదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధుర సాయి దీక్షి త్ ఎర్రుపాలెం ఏవో సాయి శివ పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యానికి... యువకుడికి గాయాలు..

**- రెండు చోట్ల కాలు విరిగిన వైనం..**

**- తప్పిన పెను ప్రమాదం...**





చింతకాని ప్రభాతవార్త మే 23: ఆర్టీసీ డ్రైవర్ నిరక్ష ్యం గా ఉంటూ అతివేగంగా బస్ నడపటం వలన రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న ద్విచక్ర వాహనం పై యువకుడు కాలు విరిగి కుప్పకూలిపోయిన ఘటన మండల పరిధిలోని నాగుల వంచ జగ్గమ్మ సెంటర్లో చోటుచేసుకుంది ..స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు మేరకు గార్లపాడు గ్రామానికి చెందిన కేతినేని అప్పారావు టూ వీలర్ మీద ఖమ్మం వెళుతున్న క్రమంలో నాగులవంచ జగ్గమ్మ సెంటర్ సమీపంలో రోడ్డు పక్కన ఆపి ఉన్నాడని ఇంతలో బోనకల్ నుంచి ఖమ్మం వెళుతున్న ఆర్టీసీ బస్సు అతి వేగంగా వచ్చి ఆగి ఉన్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో అక్కడికక్కడే అప్పారావు కిందపడిపోయాడని తెలిపారు ఈ ఘటంలో అప్పారావుకిరెండు చోట్ల విరిగిపోయింది దీంతో గాయాల పాలైన అప్పారావు ను అంబులెన్స్ లో ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.

# ముగ్గురు పాత్రికేయులు పై దాడి

**- బోనకల్, చింతకాని మండలాలలో ఘటనలు..**

**- కారులో వచ్చి దాడి చేసి పారిపోయిన దుస్థితి...**

**- గాయపడ్డ నవతెలంగాణ రిపోర్టర్ తేనే**

**- ఖండించిన జర్నలిస్ట్ సంఘాలు**

చింతకాని ప్రభాతవార్త మే 23 : ముగ్గురు పాత్రికేయులపై గంట వ్యవధిలోనే వేరువేరు చోట్ల దొంగల ముఠా దాడికి పాల్పడిన ఘటన బోనకల్ ,చింతకని మండలాలలో చోటు చేసుకుంది బోనకల్లు మండలం నవ తెలంగాణ రిపోర్టర్ గా పనిచేస్తున్న తేనె వెంకటేశ్వర్లు ఖమ్మం నుంచి తన స్వగృహం చిరునోముల వస్తున్న క్రమంలో చింతకాని మండలం నాగులవంచ గ్రామ శివారులో ఒక కారులో ముగ్గురు వ్యక్తులు వచ్చి తేనే వెంకటేశ్వర్లు కు అడ్డం తిరిగి ద్విచక్ర వాహనం సంబంధించిన తాళం చెవి తీసుకొని పిడుగులు గుద్ది చుట్టుపక్కల వాళ్ళు వచ్చే లోపు పారిపోయారని ...ఇదే క్రమంలో బోనకల్ మండలం రావినూతల హెచ్పి పెట్రోల్ బంక్ సమీపంలో ఓ పత్రికలో పాత్రికేయుడిగా పనిచేస్తున్న మంద సత్యానందం పై కూడా ఇదే ముఠా దాడి చేశారని అదేవిధంగా ప్రజాపక్షం రిపోర్టర్ గా పనిచేస్తున్న రాపల్లి గ్రామానికి చెందిన పాత్రికేయు డు పై కూడా ఈ ముగ్గురే దాడి చేశారని బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు ... పథకం ప్రకారమే దొంగల ముఠా జర్నలిస్టులపై దాడి చేసినరాని వారు పేర్కొన్నారు.

**- జర్నలిస్టులపై దాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలి**

బోనకల్లు మండలంలో వివిధ పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులపై గంట వ్యవధిలోనే దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షి ంచాలని టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు ,మై స పాపారావు తీవ్రంగా ఖండించారు జర్నలిస్టులపై దాడి చరిత్ర లో హేయమైన చర్య అని వారు అన్నారు ఈ ఘటనకు పాల్పడిన ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని వారు హెచ్చరించారు.




# పాలిసెట్ ఫలితాలలో భరత్ విద్యార్థులకు ర్యాంకులు

మధిర మే 23 ప్రభాతవార్త : శనివారం విడుదలైన తెలంగాణ పాలిసెట్



ఎంట్రెన్స్ ఫలితాల్లో పట్టణానికి చెందిన భరత్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులను సాధించినట్లు ఇండియా సంస్థల అధినేత శీలం విద్యాలత వెంకటరెడ్డి తెలిపారు.కె.వి. మనోన్విత బైపీసీ లో రాష్ట్రస్థాయి 94వ ర్యాంకు ఎంపీసీ లో 217వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. పి సుస్మిత ఎం బైపీసీలో 508/ 789ర్యాంకు,జి నిఖిల్ సాత్విక్ 624/1228,జె.శ్రీజ 1353 ర్యాంకు సాధించినట్లు వారు తెలిపారు. పదో తరగతి ఫలితాలతో పాటు పాలిసెట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను ఘనపరిచిన ఈ విద్యార్థులను వారితోపాటు ప్రిన్సిపాల్ జింకలకోటేశ్వరరావు, ఉమా ఇంచార్జి కటికల రవీందర్ రెడ్డి, బి.స్రవంతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# న్యాయం అడిగితే రైతుల పై కేసులా? లింగాల

**చింతకాని ప్రభాతవార్త మే 23:** నెల 15 రోజులుగా రైతులు పడుతున్న కష్టాలను పట్టించుకోకుండా దున్నపోతు మీద వర్షం కురిసినట్లు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ బిఆర్ఎస్ మధిర నియోజకవర్గం ఇన్చార్జి లింగాల కమల్ రాజు మండిపడ్డారు మండల కేంద్రమైన చింతకానిలో శనివారం రైతులపై పెట్టన అక్రమ కేసులను తొలగించాలని విలేకరుల సమావేశం నిర్వహించారు... ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు చేయడానికి రాజకీయం చేస్తూ అధికారులు పక్షపాతం చూపుతున్నారని ఆయన ఆరోపించారు.కడుపు మంటతో రైతులు ఆందోళన చేస్తే రైతులపై అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తున్నారని అన్నారు చింతకాని రైతుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు రైతులు పండించిన పంటను కనీసం కొనుగోలు చేయలేని దుర్మార్గ స్థితిలో రాష్ట్ర ప్రభుత్వ పాలకులు అవలంబిస్తున్నారని ఆయన తెలిపారు రైతులను విస్మరించిన ప్రభుత్వాలు చరిత్రలో ఎక్కడ మిగలలేదని ఆయన దుయ్యబట్టారు ఇప్పటికైనా ప్రభుత్వం లో ముఖ్య బాధ్యుడిగా ఉంటూ ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిగ్గు తెచ్చుకొని రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయాలని ఆయన కోరారుఈ సమావేశంలో మండల పార్టీ నాయకులు మంకెన రమేష్ బొడ్డు వెంకట రామారావు పొనుగోటి రత్నాకర్ గురజాల హనుమంత రావు బొగ్గారపు రాంబాబు గడ్డం శ్రీనివాస రావు పిన్నెల్లి శ్రీనివాస రావు చంద్రయ్య చిట్టుమోదు రాంబాబు పాల్గొన్నారు.



# గ్రామీణుల చిరకాల వాంఛ నెరవేరనుంది...

- రూ.4.75కోట్లతో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నాం
- నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తెస్తాం
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



**సుజాతనగర్, మే 23 ప్రభాతవార్త:** బ్రిడ్జి నిర్మాణంతో సీతంపేటరాఘవాపురం పరిసర గ్రామీణుల చిరకాల వాంఛ నెరవేరనుందని, రూ.4.75కోట్లతో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నామని, నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రూ.34లక్షలతో రెడ్డిపాలెం సిసి రోడ్డు నిర్మాణం పూర్తి చేశామని, రూ.45లక్షలతో నిర్మించిన ఎంఆర్సి భవనం అందుబాటులోకి వచ్చిందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ప్రజల చెంతనే ఉంటామని, రాబోయే రోజుల్లో మరిన్ని నిధులతో పల్లెల రూపురేఖలు మారుస్తాం అన్నారు. సుజాతనగర్ మండలంలో శనివారం రూ.5.54కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, తహసీల్దార్ వి వరప్రసాద్, ఎంపిడివో భారతి, ఆరడబ్ల్యూఎస్ ఏఈ గుప్తా, విద్యుత్ ఏఈ జి కిషన్, ఏడిఈ రవికుమార్, సిఐ వెంకటేశ్వర్, పిఆర్ ఏఈ రాజు, డిఈ నాగేందర్, ఎంఈఓ లీలా, ఎస్ఐ రమాదేవి, హన్మంతరావు, వ్యవసాయశాఖ అధికారి నర్మద, స్థానిక నాయకులు భూక్యా దస్రు, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, ఉపేందర్, భూక్యా శ్రీనివాస్, గుమ్మడిల్లి దర్గయ్య, బొడ్డు కేశవరావు, గారికె ఉపేందర్, నరేష్, ముక్కెర మురళి, దండు సురేష్, లావుడియా గోపి తదితరులు పాల్గొన్నారు.





# గిరిజన ప్రాంతాల అభివృద్ధి, రవాణా సౌకర్యానికి పెద్దపీట

- సమస్యల పరిష్కారంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం
- త్వరితగతిన పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**చుంచుపల్లి, మే 23 ప్రభాతవార్త:** గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడిఏ నిధుల ద్వారా పెద్దపీట వేస్తున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగా చిట్టిరామవరం నుంచి చుంచుపల్లి రహదారిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి, అలాగే కొత్తగూడెం బైపాస్ రోడ్డు నుంచి పెనుబల్లి (గరిమెళ్ళపాడు) ప్రధాన రోడ్డుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అదేవిధంగా పెనుబల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పిహెచ్సి భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనతో పల్లెల రూపురేఖలు మార్చడమే తమ ప్రధాన ధ్యేయమన్నారు. ఈ బ్రిడ్జిల నిర్మాణంతో స్థానిక ప్రజల దశాబ్దాల రవాణా కష్టాలు తీరనున్నాయని, అత్యవసర సమయాల్లో వైద్యం కోసం ఇబ్బందులు పడకుండా పెనుబల్లిలో అధునాతన ప్రాథమిక వైద్యశాల అందుబాటులోకి తెచ్చామని ఆయన వివరించారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, అధికారులు ఎంపిడివో శుభాషిణి, తహసీల్దార్ నాగరాజు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు మధుకర్, శ్రీకాంత్, నాగేంద్ర, స్థానిక నాయకులు వాసిరెడ్డి మురళి, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, భవాని, గోవిందు, సర్పంచి శాంతి శ్రీ, రెడ్డి అరుణ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం

- కేవీకే ఆధ్వర్యంలో రైతులకు అవగాహన...



**కొత్తగూడెం టౌన్, మే 23 ప్రభాతవార్త:** స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ లలిత కుమారి పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... కృషి విజ్ఞాన కేంద్రం వారు అందిస్తున్న విత్తనాలను అందుకుని పంటలలో మంచి దిగుబడులు పొందాలని చెప్పారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ టి. భరత్ పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు మార్కెట్ లో డిమాండ్ ఉన్న వరి రకాలు ముఖ్యంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వావిద్యాలయం వారు విడుదల చేసిన రకాలను ఎంచుకొని సాగు చేసుకోవాలని చెప్పారు. అలాగే రైతులు కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా వరిలో అందిస్తున్న రకాలు డబ్ల్యూ జి ఎల్ 44(సిద్ధి) అలాగే కె ఎన్ ఎమ్ 1638 పొంది అధికంగా దిగుబడులను సాధించాలని తెలిపారు. ఉద్యనా శాస్త్రవేత్త శివ మాట్లాడుతూ రైతులు ప్రతి ఒక్కరు ఇంట్లోనే ప్రకృతి వ్యవసాయ విధానంలో కూరగాయలు పండించేకోవాలని కోరటం జరిగినది . అదేవిధంగా రైతులు ఒకే రకమైన పంటలను పండిస్తున్నారు. అందువలన ఇది రైతులకు కూడా గిట్టుబాటు కావడం లేదు. కనుక రైతులు ఉధ్యాన పంటలు ఆయిల్ పామ్, మునగ సాగు తీగజాతి జరగాయలు ద్వారా పంట మార్పిడి పాటించడం ద్వారా సుస్థిర ఆదాయాన్ని పొందటంతో పాటు నేలతల్లి ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని కోరడం జరిగినది. శ్రీమతి ఈసం ప్రవళిక, 3 ఇంక్లైన్ సర్పంచ్ మాట్లాడుతు కృషి విజ్ఞాన కేంద్రం సేవలను రైతులు సరైన రీతిలో వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 120 మంది రైతులు పాల్గొనడం జరిగినది.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ఉద్యోగులు సమయపాలన, రక్షణ నియమాల పాటించాలి...

- ఏరియా వర్క్ షాప్, ఆర్.సి.హె.చ్.పి లో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్
- పాల్గొన్న డైరెక్టర్ పిపి కె.వెంకటేశ్వర్లు

**రుద్రంపూర్, మే 23 ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియాలో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్ నిర్వహిస్తున్న సమావేశాలలో భాగంగా శనివారం ఉదయం 7 గంటలకు ఏరియా వర్క్ షాప్, ఆర్.సి.హెచ్.పి విభాగాలలో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్ సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా డైరెక్టర్ పిపి కె.వెంకటేశ్వర్లు, ఏరియా జిఎం ఎం. షాలెమ్ రాజు విచ్చేసారు. ఈ కార్యక్రమంలో ముందుగా డైరెక్టర్ పి పి కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... సంస్థ ప్రస్తుత పరిస్థితులు, బహిరంగ మార్కెట్లో నెలకొన్న పోటీ, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక పరిస్థితులు తదితర అంశాలపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఉత్పత్తి ప్రక్రియలో ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించి, విధుల పట్ల నిబద్ధతతో పని చేయాలని సూచించారు. సమయపాలన, రక్షణ నియమాల పాటింపు, సమర్ధవంతమైన పనితీరుతో అధిక ఉత్పత్తి సాధించవచ్చని తెలిపారు. తదుపరి ఏరియా జిఎం ఎం. షాలెమ్ రాజు మాట్లాడుతూ... సంస్థ ఆర్థిక వ్యవహారాలు, లాభనష్టాలు, నాణ్యత, రక్షణ, సంక్షేమ కార్యక్రమాలు వంటి అంశాలపై వివరించారు. సంస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్లో చేపట్టాల్సిన చర్యలు, మరియు గనుల పరిస్థితులు, పోటీ పరిస్థితులపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ప్రతి ఉద్యోగి ఉత్పత్తి లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని, సంస్థ అభివృద్ధే ఉద్యోగుల భవిష్యత్కు బలమని వివరించారు. ఉత్పత్తి పెంపుతో పాటు నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించడం ద్వారా మార్కెట్లో సింగరేణి బొగ్గుకు మరింత ఆదరణ లభిస్తుందని పేర్కొన్నారు. అనంతరం డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్ మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ఉద్దేశము సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం, ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది. ఈ సమావేశంలో డైరెక్టర్ పి పి శ్రీ కె.వెంకటేశ్వర్లు, ఏరియా జిఎం ఎం . షాలెమ్ రాజు, వి.కె.సి.ఎం ప్రాజెక్టు ఆఫీసర్ ఎం వి నరసింహరావు, ఏజిరఎం (ఫైనాన్స్) బీబత్స, డి.జి.ఎం. (ఐఈడి) యోహన్, డిజిఎం (ఈ ఏం) లక్ష్మణమూర్తి, పర్సనల్ మేనేజర్ ఎల్ .తిరుపతి, డిజిఎం (ఈ ఎం) క్రిస్టోఫర్, ఇంచార్జ్ హెచ్.ఓ.డి (క్వాలిటీ ) అభిలాష్, ఎస్ఈ (ఈ ఎం) అజ్మీర శ్రీనివాస్, (ఏఐటీయూసి) బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు, (ఐఎన్టీయూసి) వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, ఇతర విభాగాల అధికారులు, యూనియన్ నాయకులు, పిట్ సెక్రెటరీ లు, ఉద్యోగులు,మరియు అప్రంటీస్ లు పాల్గొన్నారు.



# పాలిసెట్‌లో గీతాంజలి విద్యార్థుల ప్రతిభ

**- హర్షం వ్యక్తం చేసిన కరస్పాండెంట్**

**టి.వి.అప్పారావు, డైరెక్టర్లు పద్మ, అరుణ్**



**ఖమ్మం విద్యా విభాగం మే 23, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 10 వ తరగతి విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పాలిసెట్ ప్రవేశ పరీక్షలో ఖమ్మం శ్రీనివాస్ నగర్ లోని గీతాంజలి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. ఈ ప్రవేశ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 98,000 మంది విద్యార్థులు హాజరయ్యారు. గీతాంజలి పాఠశాల విద్యార్థి పి.నవదీప్ ఎం బైపిసి విభాగంలో 116.5 / 120 మార్కులు సాధించి స్టేట్ 35వ ర్యాంకు, ఎంపీసీ విభాగంలో 118 / 120 మార్కులు సాధించి స్టేట్ 54 వ ర్యాంక్ సాధించాడు. ఎం బైపిసి విభాగంలో వెయ్యిలోపు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులు జె.సాత్విక్ 168 ర్యాంకు ఎం.యశశ్విత 193 ర్యాంకు, ఎస్.కె.ఆసిఫ్ 304 ర్యాంకు , యు.వేదశ్రీ 394 ర్యాంకు, ఎస్. శాన్విత 479 ర్యాంకు , సిహెచ్. వెంకటలక్ష్మి 533 వ ర్యాంకు సాధించారు. ఎంపీసీ విభాగంలో 1000 లోపు రాష్ట్ర ర్యాంకులు సాధించిన విద్యార్థులు జె. సాత్విక్ 338 వ ర్యాంకు , ఎం.యశశ్విత 479 వ ర్యాంకు . ఎస్. శాన్విత 523 వ ర్యాంకు , ఎం. చరణ్ 537 వ ర్యాంకు, అర. వేదశ్రీ 598 వ ర్యాంకులు సాధించారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ టి.వి. అప్పారావు, డైరెక్టర్లు టి. పద్మ, టి.అరుణ్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, అభినందించారు.

## ఖమ్మం నియోజకవర్గం

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త మే 23:**
ఏడవ డివిజన్ టేకులపల్లి కేసీఆర్ టవర్స్ కు చెందిన మహమ్మద్ జరీనా కు సిఫారసు మేరకు విడుదలైన 33,500/ సీఎంఆర్ఎఫ్ చెక్కును కేకేసీ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ పటేల్ ఆధ్వర్యంలో ఎంపీ సమక్షంలో రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు చేతులమీదుగా అందజేయడం జరిగింది.



# రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..

**సత్తుపల్లి మే 23 ప్రభాతవార్త:**
ప్రభుత్వం రైతులకు 50 శాతం సబ్సిడీపై అందిస్తున్న పచ్చిరొట్ట విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ కోరారు. ఏం సూర్ రోడ్ లోనిసత్తుపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రైతులకు అందిస్తున్న పచ్చిరొట్ట విత్తనాలను శుక్రవారం ఎమ్మెల్యే రైతులకు అందజేశారు. సత్తుపల్లి సొసైటీ పరిధిలోని అయ్యగారి పేట, సిద్ధారం, గౌరీ గూడెం, గ్రామాలకు చెందిన రైతులు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ సొసైటీ చైర్మన్ చల్లగుండ్ల కృష్ణయ్య, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాస్ రెడ్డి, ఏవో శ్రీనివాసరావు, సొసైటీ ఉపాధ్యక్షులు గాదే చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల, నరసింహారావు, సొసైటీ సీఈవో వీరస్వామి, సర్పంచులు కౌన్సిలర్సు ఏఈవోలు రైతులు హాజరైన వారిలో ఉన్నారు.



# డెత్ సర్టిఫికెట్ కోసం అవస్థలు

**- ఇంటిదగ్గర చనిపోతే, డాక్టర్ సంతకం అడుగుతున్నారు..**

**- అక్కడకు వెళ్తే,నార్మల్ డెత్ కు సంతకం మేము ఎట్లా చేస్తామని వైద్యులు ప్రశ్నిస్తున్నారు.**

**- చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు.**

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త మే 23:**
ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 60 డివిజన్ లలో నివసిస్తున్న స్థానిక ప్రజలు అకస్మాత్తుగా తనువు చాలిస్తే, మృతుడు చనిపోయినట్లు డెత్ సర్టిఫికెట్ తీసుకోవడం మృతుల బంధువులకు ఇప్పుడు కష్టతరంగా మారింది. మొన్నటి వరకు డివిజన్ లలో ఎవరైనా ఆకాలం మరణం చెందితే వారి పెరు, అడ్రస్,కుటింబికుల ఫోన్ నెంబర్ మృతి చెందిన తారీఖు, దానం చేసిన తారీఖు వివరాలు వైకుంఠ దామమం లోని జవాన్ దగ్గర ఉన్న మున్సిపల్ రికార్డ్ లో ఆధార్ కార్డ్ మేరకు నమోదు చేస్తారు.అదేవిధంగా జిపిఎస్ విధానంతో స్మార్ట్ ఫోన్ లో తీసిన మృతుల ఫోటో జిరాక్స్ కూడా అందజేస్తారు. అట్టి రికార్డ్ ను మున్సిపల్ కార్యాలయం లో వారానికి ఓసారి మృతుల వివరాలతో కూడిన రికార్డ్ ను డెత్ సెక్షన్ లో అందజేస్తారు.ఇన్ని ఆధారాలతో కూడిన జిరాక్స్ లను సెక్షన్ అధికారికి సమర్పించి సులభతరమైన పద్దతిలో డెత్ సర్టిఫికెట్ పొందేవాళ్ళు.

**- తిరకాసు...**

పైన పేర్కొన్న ఆధారాలతో మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో డెత్ సర్టిఫికెట్ తీసుకునే వారికి తిరకాసు పెట్టడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పైన తెలిపిన వివరాలతో పాటుగా మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కొత్త తిరకాసు పెట్టి జనాలను ఆందోళనకు గురి చేయడం బాధాకరం.మృతుల వివరాలు లైవ్ లొకేషన్ డెత్ డేట్,ఆధార్,అంత్యయక్రియల డేట్ అన్ని అందజేస్తే...అవికాకుండా వాటితో పాటుగా మృతులు ఇంటిదగ్గర చనిపోయినట్లుగా డాక్టర్ సంతకం కావాలని తిరకాసు పెట్టడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నార్మల్ డెత్ జరిగినట్లు మాకు ఎలా తెలుస్తది.మా ఉద్యోగాలను ఫణంగా పెట్టి నార్మల్ డెత్ జరిగినట్లుగా సంతకం మేము ఎలా చేయాలని డాక్టర్లు ప్రశ్నిస్తున్నారు. డాక్టర్ సంతకంతో పాటుగా లాయర్ నోటరీ జత చేసి డెత్ సెక్షన్ లో అందజేస్తేనే ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు డెత్ సర్టిఫికెట్ జారీ చేస్తామనడం పట్ల నగర ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొత్త విధానంతో డెత్ సర్టిఫికెట్ కోసం అవస్థలు పడుతున్నట్లు మృతుల కుటింబికులు మనోవేదన చెందుతున్నారు. డెత్ సర్టిఫికెట్ కు డాక్టర్ సంతకం,లాయర్ నోటరీ పద్ధతిని తీసి వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




## కార్మికులకు అండగా కాంగ్రెస్ ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం టౌన్, ప్రభాత వార్త మే 23:**



కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడు కార్మికులకు అండగా ఉంటుందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు స్థానిక ఎంపీ క్యాంపు ఆఫీస్ నందు అఖిల భారత సంగటిత కార్మికుల ఉద్యోగుల కాంగ్రెస్ (కేకేసి) ఆటో యూనియన్ సభ్యులకు ఖాకి యూనిఫాం ఆయన చేతుల మీదుగా అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ కార్మికుల పక్షపాతికి ఉంటుందని అందుకు ఉదాహరణ ఈ మధ్య కాలంలో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెను మూడు రోజులలో పరిష్కరించి వారిని ప్రభుత్వ ఉద్యోగుల గా గుర్తించ్చిందని, గత పది సంవత్సరాలుగా జరగని వేతన సవరణ ను సవరించి కార్మికులకు ఆర్థిక తోడ్పాటు అందించిందని అన్నారు అదేవిధంగా ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలని కూడా త్వరలోనే పరిస్కారం చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమం లో కేకేసి జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ పటేల్, ఉపాధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, టెలికామ్ అడ్వైసర్ కమిటీ (గితిది) సభ్యులు ఉమ్మినేని కృష్ణ, రంజిత్ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, వొంటికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, నగర కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన శ్రీను, కోలేటి రాధాకృష్ణ, రామకృష్ణ రెడ్డి ఎనిగల్ల నాగేశ్వరావు, నరసింహారావు ఆటో యూనియన్ నగర అధ్యక్షులు బి సతీష్, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు వెంకట్ నాయుడు, నాయకులు వీరగౌడ్, సంగయ్య, బాలకృష్ణ,ఉపేందర్, నరేష్ వేణు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండల అధ్యక్షుడికి సన్మానం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా అధిష్టానం నియమించిన తెల్లం హరికృష్ణ ను భద్రాచలం శాసనసభ్యుదు డాక్టర్ తెల్లం వెంకటరావు సన్మానించారు దుమ్ముగూడెం నూతన అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ పలువురు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా శనివారం భద్రాచలంలో కలిశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరికృష్ణ ను శాలువాతో సన్మానించి అభినందించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన అవకాశాన్ని బాధ్యతని సద్వినియోగం చేసుకోవాలని దుమ్ముగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు అనంతరం ఎమ్మెల్యే వెంకట్రావును మర్యాదపూర్వకంగా హరికృష్ణ శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లంక శ్రీనివాసరావు మట్ట శివాజీ తెల్లం భీమరాజు కారం నవీన్ శివకృష్ణ సవలం భద్రయ్య మట్ట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

**- మణుగూరు ఏరియా ఎస్వో టూ జీఎం**

**బి.శ్రీనివాస చారి**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 23:**

సింగరేణి సంస్థ యాజమాన్యం ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా పీ వీ కాలనీ భద్రాద్రి స్టేడియంలో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరం శనివారం సాయంత్రంతో విజయవంతంగా ముగిసింది. సింగరేణి ఉద్యోగుల పిల్లల (18 సంవత్సరాల లోపు బాలబాలికలు) కోసం నిర్వహించిన ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా ఏరియా ఎస్వో టూ జీఎం బి. శ్రీనివాస చారి విచ్చేసి మాట్లాడారు.పిల్లలకు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి కలిగించడం వల్ల వారిలో ఉత్సాహం, చురుకుదనం, పట్టుదల రెట్టింపు అవుతాయన్నారు. వేసవి సెలవుల్లో బాలబాలికలు తమ సమయాన్ని వృధా చేసుకోకుండా, వారిలోని క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు సింగరేణి యాజమాన్యం ప్రతి ఏటా ఉచితంగా శిక్షణ ఇస్తోందని తెలిపారు.పిల్లల ఆసక్తికి అనుగుణంగా ఫుట్‌బాల్, అథ్లెటిక్స్, వాలీబాల్, కరాటే, బాస్కెట్‌బాల్ విభాగాల్లో అనుభవజ్ఞులైన శిక్షకులతో ఈ



శిక్షణ ఇప్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పెద్ద సంఖ్యలో బాలబాలికలు పాల్గొని ఈ శిబిరాన్ని విజయవంతం చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని జీఎం హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడ నేర్చుకున్న క్రీడలను భవిష్యత్తులోనూ తమ దినచర్యలో భాగం చేసుకుని, నిరంతర సాధనతో ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, ఫైనాన్స్ మేనేజర్ పి. రమేష్, గుర్తింపు సంఘం నాయకులు మేకల ఈశ్వర్ , ప్రాతినిధ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు , డబ్ల్యూ పిఎస్ అండ్ జీఏ గౌరవ కార్యదర్శి డి. నరేశ్ , స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శ్రీ సిహెచ్. వెంకటేశ్వరరావు , క్రీడా విభాగాల శిక్షకులు, సింగరేణి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




# దాతృత్వం చాటుకున్న కాసరబాద శ్రీనివాస్

**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 23:**



మల్లెల మడుగు గ్రామంలో శనివారం జెట్టి పూలమ్మ అనే వృద్ధురాలు వడదెబ్బతో మృతి చెందగా,వారిది నిరుపేద కుటుంబం కావటంతో పూలమ్మ దహన సంస్కారాల నిమిత్తం వారి కుటుంబానికి రిటైర్డ్ ఇంటిలిజెన్సీ ఎస్ఐ కాసరబాధ శ్రీనివాస్ ఐదువేల రూపాయలు అందజేసి దాతృత్వం చాటుకున్నారు.

# మణుగూరులో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పాయం శంకుస్థాపనలు..

**మణుగూరు, ప్రభాతవార్త, మే 23 :**

మణుగూరు మున్సిపాలిటీ లో ఐదు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం శంకుస్థాపన నిర్వహించారు. మణుగూరు మున్సిపాలిటీలో ని అన్నారం గ్రామంలో బైపాస్ రోడ్డు సైట్ లైన్ నిర్మాణం రూ.43 లక్షలు, శాంతినగర్ సైడ్ నిర్మాణ పనులకు రూ.23 లక్షలు, కోటకట్ట ప్రాంతంలో సైడ్ డ్రయిన్ నిర్మాణ పనులు రూ 47 లక్షలు, మణుగూరులో సైట్ అండ్ నిర్మాణ పనులు రూ.42 లక్షలు. గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతంలో సైడ్ డ్రాయింగ్ నిర్మాణ పనులు రూ.48 లక్షలు, మంగల కట్ట ప్రాంతాల్లో సైడ్ బండ్ నిర్మాణ పనులు రూ.47 లక్షలు,నాయుడు కుంటలో కూడిక తీత, అభివృద్ధి పనులు 2.50 కోట్లు. మొత్తం సుమారుగా 5 కోట్లు అభివృద్ధి పనుల కు శంకుస్థాపనలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లోమండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు మణుగూరులో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పాయం శంకుస్థాపనలు.. మణుగూరు, ప్రభాతవార్త, మే23 :మణుగూరు మున్సిపాలిటీ లో ఐదు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు పినపాక



శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం శంకుస్థాపన నిర్వహించారు. మణుగూరు మున్సిపాలిటీలో ని అన్నారం గ్రామంలో బైపాస్ రోడ్డు సైట్ లైన్ నిర్మాణం రూ.43 లక్షలు, శాంతినగర్ సైడ్ నిర్మాణ పనులకు రూ.23 లక్షలు, కోటకట్ట ప్రాంతంలో సైడ్ డ్రయిన్ నిర్మాణ పనులు రూ 47 లక్షలు, మణుగూరులో సైట్ అండ్ నిర్మాణ పనులు రూ.42 లక్షలు. గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతంలో సైడ్ డ్రాయింగ్ నిర్మాణ పనులు రూ.48 లక్షలు, మంగల కట్ట ప్రాంతాల్లో సైడ్ బండ్ నిర్మాణ పనులు రూ.47 లక్షలు,నాయుడు కుంటలో కూడిక తీత, అభివృద్ధి పనులు 2.50 కోట్లు. మొత్తం సుమారుగా 5 కోట్లు అభివృద్ధి పనుల కు శంకుస్థాపనలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లోమండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలీసెట్ ఫలితాలలో శ్రీవిజ్ఞాన్ విద్యార్థి ప్రతిభ

**మణుగూరు, ప్రభాతవార్త, మే 23:**



మణుగూరులోని శ్రీవిజ్ఞాన్ స్కూల్ విద్యార్థి పాలీసెట్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచాడు. మణుగూరు మండలం గుట్ట మల్లారం లోని శ్రీవిజ్ఞాన్ స్కూల్ విద్యార్థి వాసం కార్తీక్ 120 మార్కులకు గాను 116 మార్కులు సాధించి అద్భుత ప్రతిభ కనబరిచి అందరి అభినందలు అందుకున్నా డు. రాష్ట్ర స్థాయిలో టాప్5 ప్రతిభగా నిలిచిన,ఓవర్ ఆల్ గా 164 ర్యాంక్ సాధించాడని స్కూల్ కరెస్పాండంట్ సప్పిడి సాంబశివరెడ్డి తెలిపారు.విద్యార్థుల కష్టంతో పాటు,ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల విశ్వాసమే మా విజయాలకు బలం అని,,భవిష్యత్తులో ఇంకా ఉన్నత విజయాలు సాధించి మణుగూరు కీర్తి పతాకాన్ని రాష్ట్ర స్థాయిలో నిలబెడతాం అని ఆయన తెలిపారు.

# రైతుల వద్దకు శాస్త్రవేత్తలు

**మణుగూరు, ప్రభాతవార్త, మే 23:**

మణుగూరు మండలం చినరావిగూడెం గ్రామం లో రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం శనివారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కేవీకే కోఆర్డినేటర్ భరత్ మరియు శాస్త్రవేత్త శివ రైతులకు సమగ్ర పోషక యాజమాన్యం సహజ వ్యవసాయం, పంటల వైవిధ్యీకరణ, పచ్చి ఎరువు పంటల వినియోగం పై అవగాహన కల్పించారు.ఆయిల్ పామ్ సాగు విస్తరణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మణుగూరు ఏ వో రాహుల్ రెడ్డి, ఏఈఓ డాక్టర్ లక్ష్మణరావు, ఉద్యానవన శాఖ అధికారి సాయికృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ తెల్లం నరసింహారావు, రైతులు తెల్లం ధర్మరాజు, శ్యామల రామచంద్రయ్య తదితర రైతులు పాల్గొన్నారు.



# పంట అవశేషాలను కాల్చవద్దు

**- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**- పర్యావరణ పరిరక్షణతో పాటు భూసారం కాపాడాలి**

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**ఖమ్మం, మే 23, ప్రభాతవార్త :**

పంట అవశేషాలను కాల్చడం వల్ల మంటలు అదుపు తప్పి పక్కనున్న పంటలు,ఆస్తులు, విద్యుత్ లైన్లు దెబ్బతినే ప్రమాదం ఉందని, పశువులకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణానికి, భూసారానికి, రైతుల ఆర్థిక పరిస్థితికి తీవ్ర నష్టం కలుగుతుందని, పంట అవశేషాలను కాల్చవద్దని ఖమ్మం జిల్లాలో పంట కోత అనంతరం పంట అవశేషాలను విస్తృతంగా కాల్చుతున్న ఘటనలు గమనించబడుతున్నాయని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. పంట అవశేషాలను కాల్చినపుడు హానికర వాయువులు విడుదలై గాలి కాలుష్యం పెరుగుతుందని, దీని వల్ల ప్రజల్లో శ్వాసకోశ సమస్యలు పెరిగే ప్రమాదం ఉందన్నారు.పంట అవశేషాల దహనం వల్ల నేలలోని సేంద్రియ కర్బనం, నత్రజని, ఫాస్పరస్, పొటాష్ వంటి కీలక పోషకాలు నశించి భూసారం



తగ్గిపోతుందని, దీని ఫలితంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడాల్సి రావడంతో ఖర్చులు పెరిగి, దిగుబడి తగ్గుతుందని చెప్పారు.రైతులు పర్యావరణాన్ని కాపాడే విధంగా వ్యవహరించి, పంట అవశేషాలను కాల్చకుండా రోటేవేటర్ ద్వారా నేలలో కలియదున్నడం, కంపోస్ట్ లేదా వర్మీ కంపోస్ట్ తయారు చేయడం, పశుగ్రాసంగా వినియోగించడం, మల్చింగ్ పద్ధతులు అనుసరించడం వంటి ప్రత్యామ్నాయాలను అవలంబించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో తెలిపారు.

# మద్యం సేవించి వాహనం నడపుతూ పట్టుబడిన వాహనదారులకు శిక్ష, జరిమానా విధించిన న్యాయస్థానం

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:**




మద్యం మత్తులో వాహనం నడుపుతున్న వారిలో ఒకరికి ఏడు రోజుల శిక్ష, 11 మందికి 10,100/ మరొకరికి 20,100/ రూపాయలు జరిమానా విధిస్తూ..నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి.నాగలక్ష్మి తీర్పు చెప్పారు. జైలు శిక్ష పడిన వ్యక్తిని ఖమ్మం జైలు కి తరలించడం జరిగిందని ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ తెలిపారు. ట్రాఫిక్ కోర్ట్ కానిస్టేబుల్ సతీష్ ను ఇన్స్పెక్టర్ అభినందించారు.మద్యం మత్తులో వాహనాలు నడిపితే తమతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుందన్నారు. భవిష్యత్తులో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఖమ్మం ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి రహదారి భద్రతకు సహకరించాలని పోలీసులు కోరారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**ఇల్లందు, మే 23, ప్రభాతవార్త:**

క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యానికి ఎంతగానో దోహదపడతాయని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తోట లలితా శారద, మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు పింగళి నరేష్ లు అన్నారు. ఇల్లందులోని 24 ఏరియాలో గల సింగరేణి రన్స్ అండ్ గోల్డ్ స్టేడియం లో గత నెల రోజులుగా ఫుట్ బాల్ శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. మాజీ వార్డు కౌన్సిలర్ లలితా శారద భర్త తోట రమేష్ మెమోరియల్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు ఛాంపియన్స్ 2026 ఫుట్ బాల్ పోటీలు నిర్వహించి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో చిన్నారులకు ఫుట్ బాల్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. చిన్నారులు చదువుతోపాటు క్రీడల్లో



వారి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదాసు నర్సి, మాదాసు సుమన్, తోట అరుణ్, కీర్తి రవి, రాకేష్, రవిచంద్ర, క్రీడాకారులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి మే 23 ప్రభాతవార్త:**



మండలంలో పలు పంచాయతీలలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటన. పర్యటనలో భాగంగా పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం, ప్రారంభోత్సవం. 1కోటి33లక్షల రూపాయాల వ్యయంతో తడికలపూడి గ్రామ పంచాయితి లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణం చెపట్టనున్న కల్వర్ట్ స్లాబ్, సిసి పనులకుఎమ్మెల్యే శంకుస్థాపన. కిష్టారం, లచ్చగూడెం గ్రామాలలో ప్రజా ప్రభుత్వం అధ్వర్యంలో నిర్మించి ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిధారుల గృహ ప్రవేశంలో పాల్గోన్న ఎమ్మెల్యే. లచ్చగూడెం గ్రామ పంచాయితిలో నూతనంగా నిర్మించిన పంచాయితి కార్యలయం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభోత్సవం. బొమ్మనపల్లి గ్రామంలో ప్రజల



సౌకర్యార్థం గ్రామ పంచాయితి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ గౌరవ ఎమ్మెల్యే ప్రారంభం. టేకులపల్లి మండలం పర్యటనలో భాగంగా పలు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కిష్టారం, లచ్చగూడెం గ్రామాలలో పూర్తి కావడంతో లబ్ధిదారుల ఆహ్వానం మేరకు పాల్గొని లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం చేయించి.... తడికలపూడి గ్రామపంచాయితి లక్షీ మ్మపురం గ్రామం లోకోటి 33 లక్షలు రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న కల్వర్టు స్లాబ్ సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి, లచ్చగూడెం గ్రామం లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితి కార్యాలయాన్ని గ్రామ పాలకవర్గంతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. నిర్మాణంలో ఉన్న పెట్రాం చెలక బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, వారి వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ శ్రీ బానోత్ రాంబాబు, టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్కినేని శ్యామ్ మోహన్, జిల్లా కమిటి సభ్యులు కాలే ప్రసాద్, పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గోన్నారు.

## పొగాకు వ్యసనానికి దూరంగా ఉండాలి

**- యువత ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి**

**- జడ్జి స్వరూప కాటం సూచన**

**ఇల్లందు, మే 23, ప్రభాతవార్త:**



పొగాకు వినియోగం వల్ల అనారోగ్య సమస్యల వచ్చే అవకాశం ఉందని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వరూప కాటం తెలిపారు. శనివారం కోర్టు ఆవరణలో జరిగిన న్యాయ చైతన్య సదస్సులో భాగంగా ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవం, మానవ అక్రమ రవాణా పై అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహిస్తారన్నారు. పొగాకు వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, ప్రాణనష్టంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపడతారని పేర్కొన్నారు. పొగాకు వాడకం ద్వారా మానవ శరీరానికి జరిగే తీవ్ర నష్టం ఎంతో ఉందని అన్నారు. పొగాకు పరిశ్రమల వ్యాపార విధానాలను అడ్డుకోవడం, ముఖ్యంగా యువతను ఈ వ్యసనం బారిన పడకుండా రక్షి ంచడం వల్లనే సాధ్యమని తెలిపారు. పొగాకు వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండెపోటు, క్షయ, శ్వాసకోశ వ్యాధులు వస్తాయని, నికోటిన్ అనే రసాయనం దీనికి ప్రధాన వ్యసనకారణంగా ఉంటుందన్నారు. పొగాకు కు అలవాటు పడి ప్రపంచవ్యాప్తంగా ఏటా దాదాపు 80 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఇందులో సుమారు 13 లక్షల మంది పరోక్ష ధూమపానం వల్ల చనిపోతున్నారని పేర్కొన్నారు. అక్రమ మానవ రవాణా నివారణకు కఠినమైన చట్టాలు ఉన్నాయని, ఐపీసీ చట్టాలు, కొత్తగా అమల్లోకి వచ్చిన క్రిమినల్ చట్టాల ప్రకారం అక్రమ రవాణాకు పాల్పడే వారికి కఠినమైన జైలు శిక్షలు, జరిమానాలు ఉంటాయన్నారు. రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, విమానాశ్రయాలు, సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం ద్వారా మానవ అక్రమ రవాణాను అడ్డుకోవచ్చుని తెలిపారు. రెస్క్యూ, పునరావాస చర్యలు, దాడులు నిర్వహించి బాధితులను విడిపించడంతో పాటు బాధితులకు సురక్షి తమైన ఆశ్రయ గృహాలు, కౌన్సెలింగ్, వైద్య సహాయం, చట్టపరమైన సాయం అందించడం, బాధితులు సమాజంలో గౌరవంగా బతకడానికి ఉపాధి శిక్షణ, ఆర్థిక సహాయం, విద్యను అందించడం జరుగుతుందన్నారు. మానవ రవాణా జరిగే తీరు, మాయమాటలు, నకిలీ ఉద్యోగాల మోసాలపై ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని, పాఠశాల, కళాశాల స్థాయిల్లో విద్యార్థులకు అక్రమ రవాణా గురించిన అవగాహన కల్పించడం జరుగుతుందని, ఏదైనా అనుమానాస్పద చర్యలు లేదా అక్రమ రవాణా గమనించిన వెంటనే సమాచారం అందించడానికి హెల్ప్‌లైన్ నంబర్లను 1091 విస్తృతంగా ఉపయోగించాలని సూచించారు. గ్రామ, పట్టణ స్థాయిల్లో కమ్యూనిటీలను అప్రమత్తం చేయాలని, ఆర్థికంగా బలహీనంగా ఉన్న వర్గాలకు ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళలు, పిల్లలకు విద్య, ఆర్థిక స్వాతంత్రం కల్పించడం వల్ల వారు అక్రమ రవాణాదారుల వలలో పడకుండా కాపాడవచ్చని సూచించారు. మానవ అక్రమ రవాణాను నివారించడంలో ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజల పాత్ర ఎంతో ఉందని, తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక పాలసీలను, మహిళా భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చే చర్యలను చేపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భూక్యా రవికుమార్ నాయక్, జనరల్ సెక్రెటరీ షేక్ మొహమ్మద్ ఖాసిం, జాయింట్ సెక్రెటరీ చినుముల నవీన్ కుమార్, ట్రెజరీ సపావట్ బన్సీలాల్, సీనియర్ న్యాయవాది పాలమూరి బాలకృష్ణ, పెద్దూరి నర్సయ్య, సూర్యపాక సత్యనారాయణ, రబ్బాని, కోర్టు, పోలీస్

## రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

**- అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్)**

**జిల్లా అధ్యక్షులు తుపాకుల నాగేశ్వరరావు**

**గుండాల, మే 23 ప్రభాతవార్త :**

జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రైతులు పండించిన మొక్కజొన్న, వరి పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) తుపాకుల నాగేశ్వరరావు, జిల్లా నాయకులు కొమరం సీతారాములు, ఆల్ ఇండియా ట్రైబల్ ఫోర్ (ఏఐటిఎఫ్) జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని రోళ్లగడ్డ గ్రామంలో శనివారం జరిగిన అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) మండల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో మార్క్ ఫేడ్ ద్వారా కొనుగోలు చేసిన మొక్కజొన్నలు, వరి ధాన్యం తరలించడం లో నిరక్ష ్యం చేయడం తగదని అన్నారు. నెలరోజుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి కూడా రైతుల ఖాతాల్లో డబ్బులు వేయకపోవడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతు పండించిన చివరి గింజ



వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన మండలం మహాసభలు 19మంది కార్యవర్గ సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు : ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) మండల నాయకులు గడ్డం లాలయ్య, బచ్చల సారయ్య, అరేం నరేష్, పాయం ఎల్లన్న, పునేం పొట్టయ్య, ఇసం మంగన్న, కల్తి మల్లన్న, కల్తి రామ్మూర్తి, కల్తి నరసింహారావు, అరేం జోగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**



రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం సందర్శించారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను, సీజ్ చేసిన వాహనాలు,



పరిసరాలను పరిశీలించారు. రానున్న ఎన్నికలకు క్షేత్రస్థాయిలో అవగాహన ఉండాలని సెక్టర్ పోలీస్ ఆఫీసర్లకు సూచించారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన పెంపొందించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, పెండింగ్ కేసులు పరిశీలించారు. విధిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. పాత నేరస్థుల కదలికలను నిఘా పెట్టాలన్నారు.

## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియకు సహకరించాలి: తహశీల్దార్

అశ్వారావుపేట అర్బన్, మే 23 ప్రభాతవార్త:

అశ్వారావుపేట నియోజకవర్గంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ డివిజన్ (ఎసఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి తహసిల్దార్ దాసరి కిషోర్ కోరారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో బూత్ స్థాయి అధికారులు (బిఎలఓ), సూపర్ వైజర్లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమ బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలను వెంటనే సమర్పించాలన్నారు. జూన్ 26 నుండి బీఎలఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తారని, ప్రతి ఓటరు ఇంటిని కనీసం ఒక్కసారైనా సందర్శిస్తారని తెలిపారు. ఇంటింటి సర్వే (ఫారంల సేకరణ) జూన్ 26 నుండి జూలై 24 వరకు, ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ జూలై 31, అభ్యంతరాల స్వీకరణ జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు (ఫారం 8 ద్వారా సవరణలు చేసుకోవచ్చు)నని, తుది ఓటర్ల జాబితా ప్రచురణ అక్టోబర్ 1గా తెలిపారు. ఓటర్ల జాబితాలో మరణించిన వారిని, శాశ్వతంగా గ్రామం వదిలి వెళ్లిన వారిని గుర్తించి నోటీసులు జారీ చేసిన తర్వాతే తొలగిస్తారని స్పష్టం చేశారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు నిండే యువతీ యువకులు ఫారం6 ద్వారా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, వివరాల కోసం 1950 హెల్ప్‌లైన్ లేదా ఈసీఐ ఓటర్స్ పోర్టల్ ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎలఓలు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చెన్నయ్యకట్టు అలుగు కాలువ మరమ్మత్తు పనులకు శ్రీకారం

అశ్వారావుపేట రూరల్, మే 23 ప్రభాతవార్త:

మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలో చెన్నయ్యకట్టు (పెద్దచెరువు) అలుగు కాలువ మరమ్మత్తు పనులకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శ్రీకారం చుట్టారు. శనివారం అచ్యుతాపురం గ్రామంలో పర్యటించి చెన్నయ్యకట్టు (పెద్దచెరువు) అలుగు కాలువ మరమ్మత్తు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. గతంలో కురిసిన భారీవర్షాల కారణంగా చెరువు అలుగు కాలువకు గండ్లు పడిన విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా సమస్య తీవ్రతను గుర్తించిన ప్రభుత్వం ప్రత్యేక నిధులను మంజూరు చేసింది. ఆ నిధులతో గండ్లు పూడ్చి కాలువను బలోపేతం చేసే పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే జారె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, మాజీ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, స్థానిక సర్పంచ్ సరిహద్దుల పోలయ్య, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విజయవంతంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

అశ్వారావుపేట రూరల్, మే 23 ప్రభాతవార్త:

వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో మండలంలోని మల్లాయిగూడెంలో శనివారం నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్ శ్రీనివాసరావు, కె శిరీషలు సమన్వయం చేయగా రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. శ్రీనివాసరావు రైతులకు మార్కెట్ అవసరాలకు అనుగుణమైన వరి రకాల సాగు, వేరుశెనగ పంట సాగు సాంకేతిక విధానాలు, ఆయిల్‌పామ్‌లో పోషక నిర్వహణ, నీటి యాజమాన్యంపై విస్తృతంగా వివరించారు. రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆత్మ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో శాస్త్రవేత్తలు రైతులతో మమేకమై వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాలలో వ్యవసాయ కళాశాల సిబ్బంది, విద్యార్థులు, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇండ్లు

అశ్వారావుపేట రూరల్, మే 23 ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేద కుటుంబానికి ఆత్మ గౌరవానికి ప్రతీక అని



ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శనివారం మండలంలోని పర్యటించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం పురోగతిని పరిశీలించారు. మండలంలోని పాత రెడ్డిగూడెం గ్రామ పంచాయతీని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి 100 శాతం ఇండ్ల మంజూరు జరిగిందని తెలిపారు. అయితే కొన్ని కుటుంబాలు అనివార్య కారణాల వల్ల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించకపోవడం అసంపూర్తి నిర్మాణాలు మరికొన్ని చోట్ల నిర్మాణ పనులు నెమ్మదిగా కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ చక్కని అవకాశాన్ని ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకొని త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, తుమ్మా రాంబాబు, స్థానిక సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలకుంటలో వైభవంగా చెన్నారావు సేవ

అశ్వారావుపేట రూరల్, మే 23 ప్రభాతవార్త:

మండల పరిధిలోని తిరుమలకుంట గ్రామంలో శనివారం చెన్నారావు సేవ అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొనగా, చిన్నా పెద్దా తేడా



లేకుండా ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన 30 దైవాల ఊరేగింపు గ్రామ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. డప్పుల మోగింపులు, భక్తి గీతాలు, హారతుల నడుమ దైవాలను గ్రామ వీధుల గుండా ఊరేగించారు. దైవాలను ఊరేగిస్తూ వస్తుండగా భక్తులు ఎవరికి వారు దైవాలపై నీళ్లు అరబోసి, దన్నం పెట్టుకుని, కొబ్బరికాయలు కొట్టి నమస్కారం చేసుకుంటూ భక్తి భావాన్ని చాటుకున్నారు. గ్రామంలోని ప్రతి వీధిలో భక్తి పారవశ్యం కనిపించింది. కొనా రోశయ్య, కొనాకళ్ల నాగయ్య, పామర్తి వెంకటరమణ, గొల్లపల్లి వెంకన్నబాబు గ్రామ ప్రజల సహకారంతో చెన్నారావు సేవా కార్యక్రమం కార్యక్రమం విజయవంతం కావడానికి గ్రామ యువత, మహిళలు, పెద్దలు సమిష్టిగా కృషి చేశారు.

## ఎఎసఆర్ నగర్‌లో పర్యటించిన జూపల్లి

అశ్వారావుపేట అర్బన్, మే 23 ప్రభాతవార్త:

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఎఎసఆర్ నగర్ 10వ వార్డులో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు చాలా సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న లో ఓల్టేజ్ విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా 100 కెవి నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ నిండా హరిబాబు కూడా పాల్గొన్నారు. అలాగే గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న పత్తిపాటి కామేశ్వరావుకి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రూ.1 లక్షల ఎలఓసి చెక్కును జూపల్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి ప్రమోద్, విద్యుత్ శాఖ ఎఇ వెంకట్, లైన్మెన్ రామ్ కుమార్, జూనియర్ లైన్మెన్ పాషా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






## భానుడి భగభగలు

## రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు

దమ్మపేట రూరల్ మే 23 ప్రభాతవార్త :

భానుడి ప్రతాపానికి మండల వ్యాప్తంగా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దమ్మపేటలో శుక్ర, శనివారాల్లో 44 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయినట్లు వాతావరణ సూచికలు చూపిస్తున్నాయి. భానుడి వేడికి రహదారులన్ని నిర్మానుషంగా మారాయి. ఇంకా నాలుగు రోజులు పాటు ఎండలు తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ప్రజలకు సూచిస్తుంది. నిప్పులు కొలిమిలా భానుడి తాపానికి ప్రజలు రాత్రి వేళల్లో ఉక్క పోతలతో ఉక్కిరి బిక్కిరవుతున్నారు. ఫ్యాన్ల వేడి గాలితో పిల్లల, పెద్దలు అవస్థలు పడుతున్నారు. మరో రెండు రోజుల్లో రోహిణి కార్తె రానున్న నేపథ్యంలో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వేసవి తాపానికి ఉదయం 11:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు బయటకు రావద్దని ప్రభుత్వం హెచ్చరిస్తుంది. మంచినీరు, మజ్జిగ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని, డి హైడ్రేషన్ కు గురికాకుండా బయటికి వెళ్ళేటప్పుడు కాటన్ దుస్తులు, టోపీ, అవసరాన్ని బట్టి ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.



## ఎసఐ రాజేష్‌ని సన్మానించిన పంచాయతీ పాలకవర్గం

దమ్మపేట, మే 23, ప్రభాతవార్త:

దమ్మపేట నూతన ఎసఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన రాజేష్ కుమార్‌ని శనివారం దమ్మపేట పంచాయతీ పాలకవర్గం సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించి, మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా ఎసఐ రాజేష్ కుమార్ మాట్లాడుతూ అశ్వారావుపేట ఎసఐ గా చేసినప్పుడు దమ్మపేట మండలం నాకు సుపరిచితం అన్నారు. ఈ సందర్భంగా దమ్మపేట పంచాయతీ పాలక వర్గంతో సీసీ కెమెరాల ఏర్పాటు, డ్రంక్ అండ్ డ్రైవ్ వలన జరుగుతున్న ప్రమాదాలు, మితిమీరిన వేగంతో బైకు నడుపుతున్న యువతను అరికట్టే చర్యలు, ప్రమాదాలు జరిగే స్థలాలు, టర్నింగ్‌ల వద్ద బారికేడ్లు ఏర్పాటు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను శుభ్రం చేసే వాటి గురించి ఎస్సై చర్చించారు. ఎసఐని కలిసిన వారిలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, చాట్ల శ్రీనివాసరావు, ఉయ్యాల లక్ష్మీ మ్మనారాయణ, రూపా రాంబాబు, బత్తుల సాయి, దాసరోజు సరిత రామారావు, బద్దె వెంకటలీల, ధర్మసోతు పద్మ, పూనెం పోలమ్మ, పసుమర్తి కుసుమాంబ, చిన్నశెట్టి నాగలక్ష్మి మ్మ ఉన్నారు.



# మా బిడ్డను బతికించండి ప్లీజ్...

**కన్న బిడ్డకి యాక్సిడెంట్ రూపంలో ప్రమాదం సంభవించి .. పుట్టెడు శోఖకష్టం దాపరించి,హాస్పిటల్లో వైద్యానికి..చేతిలో చిల్లి గవ్వకూడా లేక వట్టి చేతులే మిగిలి..దిక్కు తోచని దుర్భర కఠినస్థితిలో ..చేసేది లేక దాతల సాయం కోసం ఓ పేదింటి అమ్మానాన్నలు దీనంగా ఆర్థిస్తున్నారు..**

*కొణిజర్ల మే 23 ప్రభాత వార్త :*

పేదరికంలో పుట్టడమే శాపంగా మారిందా అన్నట్లు, ఓ అభం శుభం తెలియని ఓ చిన్నారి బిడ్డకి అనుకోని రీతిలో యాక్సిడెంట్కి గురై తలకు తీవ్ర గాయమై..ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న ఘోర దురదుష్ట శోక కష్టం దాపరించింది.. ఆ చిన్నారి బిడ్డకు వైద్య చికిత్స చేపిద్దామంటే ఆమె తల్లిదండ్రులదీ కూలి పనులకు వెళ్లి రెక్కాడితేనే గానీ డొక్కాడని దుర్భర దినసరి కూలీ జీవన దుస్థితిలో ఉండి,వారి ఒక్కగానొక్క కూతురుకి ప్రమాదం సంభవించి, హాస్పిటల్లో మంచి చికిత్స చేపిద్దామంటే చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో మా బిడ్డను బ్రతికించండి ప్లీజ్ అంటూ..దాతల సాయం కోసం చేయి చాచి ప్రాధేయపడుతున్న హృదయ విదారక కఠినస్థితి..ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం చిన్నమునగాల గ్రామానికి చెందిన బంక నాగేశ్వరావు, అతని భార్య నాగజ్యోతి, కూతురు శ్రీనిధి (వయసు 13)ముగ్గురు కలిసి మోటార్ సైకిల్ బైక్ పై గత సోమవారం నాడు ఓ పని నిమిత్తం ఖమ్మం వెళ్లి తిరుగు ప్రయాణంలో..గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డులో సోమవారం గ్రామం వైపుకు వస్తున్నక్రమంలో గోపవరం చిన్నమునగాల గ్రామాల పరిధిలోకి రాగానే ప్రమాదవశాత్తు సెల్ఫ్ యాక్సిడెంట్ కి గురై, ముగ్గురుకీ గాయాలై, ఖమ్మం ప్రభుత్వం వైద్యాశాలకు తరలించి చికిత్స అందించగా ..వారిలో ఒకరైన చిన్నారి కూతురు శ్రీ నిధి..తలకి, కన్నుభాగంలో ఎముక విరిగి, తీవ్ర గాయం కావడంతో మెదడులో రక్త స్రావమై గడ్డకట్టి ప్రాణాపాయ స్థితిలో కొట్టు మిట్టాడుతూ..పరిస్థితి విషయమించడంతో.. ప్రైవేటు వైద్యశాలకెళ్ళి ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య చికిత్స చేయించాలంటే అట్టి కార్డులో ఆ బిడ్డ పేరు లేకపోవడంతో ప్రశ్నార్థకంగా మారిందని..చేసేది లేక అక్కడ నుండి ఖమ్మంలో ఉన్న స్తంబాద్రి ప్రయివేట్ హాస్పిటల్ లో చేర్పించి..ఐసీయూలో అత్యవసర చికిత్స పొందుతున్న తీవ్ర విషాదకర పరిస్థితి..కాగా బాధిత కుటుంబానిది నిరుపేద దినసరి కూలీ కుటుంబ నేపథ్యం కావడంతో.. తమ



బిడ్డకు వైద్య చికిత్సకు సుమారు మూడు నాలుగు లక్షల రూపాయల ఖర్చు అవుతుందని వైద్యులు తెలపడంతో.. అంత కరీదైన వైద్యం చేయించుకునే స్తోమత లేని పేదరికం దుస్థితి ఆ బిడ్డకి శాపంగా దాపరించడంతో..చేసేది లేక ఆబిడ్డ తల్లిదండ్రులు దాతలు ఎవరైనా ముందుకొచ్చి ఎంతోకొంత తోచిన మేర సహాయం అందించి మా బిడ్డను బ్రతికించండని ప్లీజ్ అంటూ చేతులు జోడించి ఆర్థిస్తున్నారు.. కావున ఇట్టి విషయమై దాతలు అందరూ స్పందించి మానవతా దృక్పథంతో చేతనైన మేర ఆర్థిక సహాయం అందించి దాతృత్వం చాటుకొని చిన్నారి బిడ్డ ప్రాణాలు కాపాడగలరని వేడుకొంటున్నారు.మనం చేసే చిన్న సహాయమే ఐనా.. దానికి కొంతమంది చేతులు కలిపి ముందుకొస్తే..ఓ చిన్నారి బిడ్డ ప్రాణాన్ని కాపాడవచ్చును.. అట్టి బాధిత కుటుంబం ఫోన్ నెంబర్ 9398309076 లేదా 9100264432 కి సంప్రదించి..ఫోన్ పే చేసి ఆపన్న హస్తం అందించి బాసటగా నిలవాలని కుటుంబ సభ్యులు,గ్రామస్తులు, స్నేహితులు కోరుతున్నారు.

## తండ్రి ఆశయాలను నెరవేర్చడమే నా లక్ష్యం

**అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి**

**సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలిమనీషా లక్ష్మి**

*కారేపల్లి మే 23 ప్రభాతవార్త*

తన తండ్రి వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దివంగత బానోత్ మదన్ లాల్ ఆశయాలను నెరవేర్చడం ప్రధాన లక్ష ్యంగా రాజకీయ ాల్లోకి వచ్చానని ప్రజలకు అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి అని మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కూతురు మనీషా లక్షి ్మ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో గల జడల కాంప్లెక్స్ నందు శనివారం మండల బి ఆర్ఎస్ నేతల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మనిషా లక్షి ్మ మాట్లాడుతూ జూన్ నెలలో ప్రారంభమయ్యే పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ లో నేతలు కార్యకర్తలు చురుగ్గా పాల్గొని పార్టీ సభ్యులను నమోదు చేయాలన్నారు. బూత్ కమిటీల కు సంబంధించి సభ్యులకు త్వరలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రత్యేక సమావేశం నిర్వహించి దశ దిశ నిర్దేశించాన్నట్టు తెలిపారు. తనకు రాజకీయ అనుభవం లేకపోయినా ప్రజాసేవ పరమావధిగా పార్టీ నిర్దేశించే లక్ష్యాల కనుగుణంగా పనిచేస్తానన్నారు. అందరి ప్రేమ అభిమానమే మనోబలంగా శక్తి వంచన లేకుండా కృషి చేయడానికి పనిచేస్తున్నట్టు తెలిపారు.క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వైరా నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, "మీకు నేనున్నాను" అంటూ ధైర్యాన్ని, భరోసాను ఇచ్చారు. తన తండ్రి ఆశ యాలు, ఆయన నేర్పిన సేవా నిరతిని గుండెల్లో నింపు కొని, ఆయన అడుగుజాడల్లోనే నడుస్తానని ఆమె పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తానని పునరు ద్ఘాటించారు.నాన్న ప్రజలకు చేసిన సేవలే నాకు మార్గదర్శకం అన్నారు. వైరా నియోజకవర్గ ప్రజలను నా సొంత కుటుంబ సభ్యుల్లా చూసుకుంటానని.నియోజ కవర్గ ప్రజల ముఖాల్లో ఆనందం చూడటమే నా ధ్యేయం అని పేర్కొన్నారు.నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ అందు బాటులో ఉంటూ,వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానన్నారు. మాజీ జెడ్పిటిసి వాంకుడోత్ జగన్ మాట్లాడుతూ పార్టీ అగ్ర నేతల ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో సభ్యత్వ నమోదు ప్రక్రియ జూన్ నెల మొదటి వారంలో ప్రారంభమోతుందన్నారు. తండ్రి ఆశయాలను నెరవేర్చే క్రమంలో మన ముందుకు వచ్చిన మనిషా లక్షి ్మ సింగరేణి మండల బి ఆర్ఎస్ నాయకత్వం స్వాగతిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్ మాజీ జెడ్పిటిసి వాంకుడోత్ జగన్ మైనారిటీ నేత షేక్ గౌసిద్దీన్ డొంకన రవీందర్ వెన్ను వెంకటేశ్వర్లు లాకావత్ రాము జడల కళ్యాణ్ గంగరబోయిన మురళి గంగరబోయిన మురళి కిలారి వెంకటేశ్వర్లు అజ్మీర్ రవి జాల సాంబ గ్రామ కమిటీ ల సభ్యులు పాల్గొన్నారు





## రెండో రోజుకు చేరిన గ్రామ దీపికుల సమ్మె

*వైరా టౌన్ మే 23 (ప్రభాతవార్త)*

వైరా రింగ్ రోడ్డు వద్ద గ్రామ దీపికలు సమస్యలు పరిష్కరించాలంటూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష రెండో రోజుకి చేరుకుంది. గ్రామ దీపికల వేతనాల పెంపుదల తో పాటు ఉద్యోగ భద్రత కూడా కల్పించాలని దీక్షణ చేపట్టడం జరిగింది. గ్రామ దీపకులకు వేతనం పెంచి ప్రభుత్వం వారిని ఉద్యోగులుగా గుర్తించాలని ప్రతి గ్రామంలో గ్రామ దీపికాలు మహిళా సమైక్యాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రభుత్వ పథకాలను సైతం ప్రజలకు వివరిస్తున్నారని,గ్రామ దీపికల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని వేతనం పెంచాలని అన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల విషయంలో గ్రామ దీపికలు పూర్తిస్థాయిలో ఆ పథకాల అమలను ప్రజలకు వివరించడంలో ముందున్నారని విషయాన్ని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గద్దె నీరజ, పద్మావతి,శైలజ,నిర్మల, మమత,తేజ, ప్రభావతి, రమాదేవి,రాధా,మణి, మల్లేశ్వరి,విజయలక్షి ్మ ,స్రవంతి తదితరులు పాల్గొన్నారు.






## గ్రామ దీపికల సమ్మెకు సిపిఎం మద్దతు

సిపియం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం

*వైరా టౌన్ మే 23 (ప్రభాతవార్త)*

గ్రామ దీపికలు తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు. గ్రామ దీపికల వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు చేస్తున్న ఆందోళనకు సిపిఎం పూర్తి మద్దతు



తెలుపుతుంది. సిపియం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు.గ్రామ దీపికలు గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సమాఖ్యల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రతి గ్రామంలో మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి వారిచేసే సేవలు. ప్రభుత్వ పథకాల అమలులో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం, మహిళా సంఘాలను బలోపేతం చేయడం వంటి బాధ్యతలను వారు సమర్ధవంతంగా నిర్వహిస్తు న్నారు.అయితే ఇంత కీలకమైన సేవలు అందిస్తున్న గ్రామ దీపికలకు తగిన వేతనాలు లేకపోవడం, ఉద్యోగ భద్రత కల్పించకపోవడం బాధాకరం. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామ దీపికల సమస్యలను పరిష్కరించాలి. వేతనాలను పెంచడంతో పాటు వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.గ్రామ దీపికల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జరుగుతున్న సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోంది. ఎండ తీవ్రత ఉన్న వాళ్లు టెంట్లు కింద సమ్మె చేస్తున్న ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి స్పందన రాకపోవటం వారి పట్ల ప్రభుత్వం ఉన్న శ్రద్ధ అర్థం అవుతుందని అన్నారు. ప్రభుత్వం వారితో చర్చలు జరిపి తక్షణమే సమస్యలను పరిష్కరించాలని భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు.

## ఊట్కూర్ లో జాన్ పహాడ్ సైదులు దర్గా

**స్థల దాత, నిర్మాణ దాత ను ఘనంగా సన్మానించిన ముస్లిం పెద్దలు**

**దర్గాను దర్శించుకున్న ఏపూరి మహేంద్ర కుమార్, ఫత్తే మహమ్మద్, మల్లి బాబు యాదవ్**

*కామేపల్లి, మే 23 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ఊట్కూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన జాన్ పహాడ్ సైదులు దర్గాను గ్రామ పెద్దలు ఏపూరి మహేంద్ర కుమార్, ముస్లిం



పెద్దలు షేక్ ఫతే మహమ్మద్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, రాయల ఉపేందర్ రావు శనివారం దర్శించుకున్నారు.అనంతరం దర్గా నిర్మాణం కొరకు స్థలం ను దానం చేసిన దాత పొద్దుటూరి అనంతరా ములు,నిర్మాణ దాత షేక్ రఫీ (వైజాగ్) ను అభినందించి వారిని శాలువాతో స న్మానించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముస్లిం పెద్దలు,ముస్లింలు పాల్గొన్నారు.



## ఇంజనీరింగ్ ఫైనల్ ఫలితాల్లో సాయిస్ఫూర్తి కళాశాల విద్యార్థులు అగ్రస్థానం...

**సత్తుపల్లి మే 23 ప్రభాతవార్త:**

ఇంజనీరింగ్ విద్యార్థినీ విద్యార్థుల నాలుగో సంవత్సరం ఫైనల్ పరీక్ష ఫలితాలు జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ (జెఎన్టియు) హైదరాబాద్ వారు శనివారం ప్రకటించిన ఫలితాల్లో మండలంలోని బి గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి కళాశాల ఘనతనుపునరావృతం చేశారనికళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరిశేషారత్నకుమారి లు శనివారం సంయుక్త ప్రకటనలో తెలియజేసారు. ఫలితాలు సాధించిన వాళ్లలో విద్యార్థినీ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, స్థానాల్లో నిలిచారని వారి వివరాలనుబ్రాంచీల వారీగా విద్యార్థులు సాధించిన ఫలితాలు వారువెల్లడించారు.ట్రిపుల్ ఈ షేక్. రహమత్ పాషా 9.55, ఫస్ట్ కనపర్తి.గోపీచంద్ 9.4 సెకండ్, కొర్రా.వెంకట నరసింహరావు 9.4 సెకండ్, మందలోజు. మేఘన 9.4 సెకండ్,మెకానికల్ ఇంజనీరింగ్,లోగంధం.రామ కృష్ణ 9.25 ఫస్ట్, మోరంపూడి.హిమంత్ 7.55 సెకండ్, ఈసిఈ విభాగంలోనడ్డి ప్రీతి 9.55 ఫస్ట్, పామర్తి.కావ్య 9.55 ఫస్ట్,చిలకమర్తి. సత్య హర్షిత 9.4 సెకండ్, మోటమర్రి. ఉశస్విని వినూత్న9.4 సెకండ్, పలివెల.నాగ కృష్ణ 9.4 సెకండ్, సోమవారపు ప్రియ 9.4 సెకండ్, సియస్ సి విభాగంలో గరిడేపల్లి. సాయిసునంద ౼9.7 ఫస్ట్, పాలెం. హరికీర్తి 9.7 ఫస్ట్, చారుగుండ్ల. వెంకటసాయి అమృతవాగ్దేవి 9.55 సెకండ్, మల్లెల్లి సాయి మానస 9.55 సెకండ్, షేక్ నజహారత్ 9.55 సెకండ్, తడికమళ్ల. పుష్పలత 9.55 సెకండ్, తేజావత్ నందిని భాయ్9.55 సియస్ ఎం విభాగంలో,గూడూరు నాగిరెడ్డి 9.55 ఫస్ట్, నూక.ఫణివెంకటసాయి శ్రీ అలేఖ్య9.55 ఫస్ట్, పదిర.భార్గవి 9.55 ఫస్ట్, పులికొండ. తపస్వి 9.55 ఫస్ట్, పప్పుల నాగం శివకుమార్ 9.55 ఫస్ట్,అన్నపురెడ్డి. లహరి 9.4సెకండ్, చిరుమామిళ్ల. వర్షిణి 9.4సెకండ్, పద్మనాభుని.హేమలత 9.4 సెకండ్, పెన్నాడ.సాయి శ్రీజ 9.4 సెకండ్, సారంగుల. భార్గవి 9.4 సెకండ్, సుంకర. సాయి ప్రశాంతి 9.4 సెకండ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్,



డేటా సైన్స్ విభాగంలో, అడపా.భరణి 9.7 ఫస్ట్, పందిటి.తేజశ్రీ 9.7 ఫస్ట్, శీలం.తేజశ్రీ 9.7 ఫస్ట్, చెన్ను.సాయిమైథిలి 9.4 సెకండ్, చిల్లపల్లి. స్నేహ 9.4 సెకండ్,గూడూరు కిషోర్ రెడ్డి 9.4 సెకండ్, పాకలపాటి మానస9.4సెకండ్,పారేపల్లి.శ్రీవిద్య 8.9 థర్డ్, సాధించారని వారు తెలిపారు.సెమిస్టర్ గ్రేడ్ పాయింట్ అవేరేజ్ తో బ్రాంచీల వారీగా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు.కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి , విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విద వర్చువల్ గా మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థినీ,విద్యార్థులకృషిఅభినందనీయమని చెప్పారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యలో పరీక్షలు విజయానికి ఒక సోపానం దానికి మీ శాయశక్తులా కృషి చేయడం వల్ల మీకృషి మీకు అద్భుతమైన ఫలితాలు తెస్తుంది. ప్రశాంతంగా పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడానికి ఆత్మవిశ్వాసంతో ఉండాలని కోరారు. విద్యార్థినీ,విద్యార్థులు పట్టుదలతో చదువుకొని అత్యధిక మార్కులు సాధించి సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ప్రభాకర్ రెడ్డి కోరారు.




## పాలీసెట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన అర్ఫాజ్ అలీ...

**- అభినందించిన ఎంఈఓ...**

**సత్తుపల్లి మే 23 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి ఈనెల 13వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పాలీసెట్ ఎంట్రెన్స్ ఫలితాలు శనివారం వెలుపడ్డాయి. సత్తుపల్లిలోవిశ్వశాంతి విద్యాలయం విద్యార్థి ఎండి. అర్ఫజ్ అలీ 120/120 మార్కులతో రాష్ట్ర స్థాయిలోప్రథమ స్థానం సాధించాడు.పాలీసెట్ ఎంట్రన్స్ లో సత్తుపల్లి కి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ లభించడం ఇదే మొదటిసారి. ఈ సందర్భంగా విద్యార్థి అర్ఫజ్ అలీని, ఎంఈఓ ఎన్ రాజేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరావులుఅభినందించా రు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్, ఉప సర్పంచ్...

**సత్తుపల్లి మే 23 ప్రభాతవార్త:**

సత్తుపల్లి మండలం పాకలగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను సర్పంచ్ ఉప సర్పంచ్ ధారావత్ సునీత, చిన్న శెట్టి మాధవరావులు శనివారం ప్రారంభించారు. ఈ గ్రామంలోని కూలీలు ఇక్కడ పనులు లేక గత ఐదు సంవత్సరాల నుంచి పక్క గ్రామాలకు వెళ్లి పనులు చేసి జీవిస్తూ ఉన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ దృష్టికి తీసుకెళ్లి కూలీలకు పనులు కల్పించాలని చెప్పటంతో స్పందించిన ఎమ్మెల్యే దంపతులు అధికారులతో మాట్లాడి సత్యనారాయణపురం గ్రామంలో ఉపాధిహామీ పనిని ప్రారంభించడం జరిగింది. పక్క ఊరికి వెళ్లలేక చాలామంది పనిచేయడానికి వెళ్లట్లేదు, ఊరిలోనే పని ఉన్నట్లయితే అందరూ పని చేసుకుంటారు, అని చెప్పి అధికారులతో మాట్లాడించి ఉపాధి హామీ పనిని సత్యనారాయణపురంలో చేసుకునేటట్లుగా ఏర్పాటు చేయడం



జరిగిందని సర్పంచ్, ఉప సర్పంచ్ లు తెలిపారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లకు పాకలగూడెం సర్పంచ్ సునీత, వైస్ సర్పంచ్ చిన్నంశెట్టి మాధవరావు, కాంగ్రెస్ నాయకులు గుమ్మల్ల అప్పారావు, తిరుమల సాయి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్వేత ఉపాధి హామీ కూలీలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## పేద కుటుంబాలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి...

**- లబ్ధిదారులకు ఐదు లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే...**

**సత్తుపల్లి మే 23 ప్రభాతవార్త:**

వివిధ రకాల వ్యాధులు సోకి పట్టణాల్లోని కార్పొరేట్ హాస్పటల్లోవేలాదిరూపాయలు ఖర్చు చేసి వైద్యం చేసుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఓ వరంల పనిచేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు అన్నారు. సత్తుపల్లిక్యాంపుకార్యాలయంలో శనివారం సత్తుపల్లి, మున్సిపాలిటీలోని, 12 మంది లబ్ధిదారులకు నాలుగు లక్షల 74 వేల 500 రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే అందించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడంలో ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికేసాధ్యమవుతుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ పేద ప్రజలకు అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలను నిర్విరామంగా కొనసాగిస్తున్న ఈ ఇందిరమ్మ ప్రజా పాలన మీరంతా ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, ఎండి కమల పాషా, విరివాడ నాగభూషణం, పింగళి శామ్యూల్, మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్, కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, పలువులు కౌన్సిలర్స్ లబ్ధిదారులు హాజరైన వారిలో ఉన్నారు.



## ఉపాధి హామీ కూలీలకు అండగా ఉంటాం

**- సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**

**వేంసూర్,మే 23,ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన వేంసూరు గ్రామం లో సుమారు 200 మంది ఉపాధి హామీ కూలీలను శనివారం రోజు వేంసూరు గ్రామ చెరువు వద్ద ఎమ్మెల్యే మట్టా.రాగమయి దయానంద్ కలిసారు.గ్రామ సర్పంచ్ ఫకృద్దీన్,వేంసూరు ఎమ్మార్వో మాణిక్ రావు,ఎంపీడీఓ కావ్య తో స్వయంగా ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న ప్రాంతం వద్ద కు వెళ్లి,వారి సమస్యలు అడిగి తెలుసుకొని అధికారులు తో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్య మంత్రి బట్టి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల,పొంగులేటి అందిస్తున్న పథకాలు గురించి ప్రజలకు వివరించారు.ఉపాధి హామీ కూలీల పని విధానం,ఆరోగ్య సమస్యలు,ఉపాధి హామీ కూలీల బ్యాంక్ డబ్బుల సమస్యలు గురించి తెలుసుకున్నారు.ఉపాధి హామీ కూలీలకు మెడికల్ కిట్స్,మజ్జిగ ప్యాకెట్స్ అందించి,అందరికీ టిఫిన్స్ స్వయంగా వడ్డించారు.రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లు,కొత్త ఫించన్ లు కాంగ్రెస్ ప్రభుత్వం అతి త్వరలో అందిస్తుంది అని తెలియజేసారు.వేంసూరు



గ్రామంలో మోరంపూడి.భాస్కరరావు సతీమణి ని కలుసుకొని ఆమె ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్,గ్రామ సర్పంచ్ ఫక్రుద్దీన్,వేంసూర్ తహసీల్దార్ మానిక్ రావ్,ఎంపీడీవో కావ్య,వేంసూర్ ఎస్సై కవిత,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ సోమిరెడ్డి,సీనియర్ నాయకులు దుగ్గిరాల.అశోక్,వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,కందుకూరు సొసైటీ చైర్మన్ గొర్ల సంజీవరెడ్డి,వేంసూరు మండల,గ్రామ కాంగ్రెస్ నాయకులు,వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు, మహిళలు ఆదెమ్మ, సైదాబీ, ఆదంబి, జైమూన్, ఎంకమ్మ, మల్లేశ్వరి, రజిని, గ్రామస్తులు యాకుబ్, శ్రీను, రాము, శ్రేష్టి, లక్ష్మయ్య, వెంకట్రావు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రులకు ఆర్థిక సహాయం

**కల్లూరు, మే 23, ప్రభాతవార్త:**

కల్లూరు మండల పరిధిలోని పడమర లోకవరం, కల్లూరు , శాంతినగర్ తదితర ప్రాంతాలకు చెందిన చిన్ననాటి బాల్యమిత్రులు పలు రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సమాచారం తెలుసుకున్న19841985 సంవత్సరం టెన్త్ క్లాస్ క్లాస్మేట్స్ మిత్రులు పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు. కల్లూరు లోని గవర్నమెంట్ స్కూల్లో చదువుకున్న. 198485 సంవత్సరం టెన్త్ క్లాస్ క్లాస్మేట్స్ కన్నె కంటి రవికుమార్ గత రెండు సంవత్సరాల క్రితంరోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై, ఖమ్మం, విజయవాడలో మెరుగైనవైద్య సేవలు పొందిన అనంతరం పడమరలోకారం గ్రామంలో ఇంటి వద్ద ఫిజియోథెరపీవైద్య సేవలు పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్నాడు. కల్లూరు పట్టణానికి చెందిన, సయ్యద్ వహాబ్, శాంతినగర్ కాలనీకి చెందిన సిహెచ్ శిరోమణి పలు రకాల అనారోగ్య సమస్యలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న సహచర క్లాస్మేట్ మిత్రులు షేక్ ప్యారి, సయ్యద్ నబీ, బొల్లం రామారావు, షేక్ అప్జల్ పాషా, జక్కంపూడి సత్యవతి, యాసమనేని సురేఖ తదితరులు వారి స్వగృహాలకు వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. వైద్య సేవల నిమిత్తం క్లాస్మేట్స్ మిత్రుల ఆర్థిక సహకారంతో 21 వేల రూపాయల నగదును ఇద్దరు మిత్రులకు కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేయడం జరిగింది. క్లాస్మేట్ మిత్రుల అందరి తరపున తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బాల్య మిత్రులందరు సంపూర్ణ ఆరోగ్యం తో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు.

## పాలేరు నియోజకవర్గంలో షాడోల పాలన..

### ఎన్నికైన సర్పంచ్‌కు అవమానం -

### గ్రామాభివృద్ధిని అడ్డుకుంటున్నారని సర్పంచ్ ఆర్మీ రవి ఆరోపణ

### "గ్రామపంచాయతీ పాలకవర్గంతో సంచలన ప్రెస్ మీట్

*తిరుమలాయపాలెం, మే 23 (ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండలం సుద్దవాగు తండా గ్రామపంచాయతీలో జరుగుతున్న అన్యాయాలు, అధికార దుర్వినియోగం మరియు గ్రామాభివృద్ధిని అడ్డుకుంటున్న వ్యవహారాలపై సర్పంచ్ బానోత్ రవి (ఆర్మీ రవి) ఈరోజు నిర్వహించిన పత్రికా సమావేశంలో సంచలన ఆరోపణలు



చేశారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంలో కొందరు వ్యక్తులు "షాడో ఎమ్మెల్యేలు"లా వ్యవహరిస్తూ ఎన్నికైన ప్రజాప్రతినిధుల అధికారాలను హరిస్తున్నారని ఆయన ఆరోపించారు. గ్రామానికి రావాల్సిన అభివృద్ధి నిధులను అడ్డుకోవడం, గ్రామపంచాయతీ పనులు జరగకుండా అధికారులపై ఒత్తిడి తేవడం, ఉపాధి హామీ పథకంలో సర్పంచ్‌కు సమాచారం ఇవ్వకుండా వ్యవహరించడం వంటి అంశాలపై తన వద్ద పూర్తి సాక్ష్యాధారాలు ఉన్నాయని తెలిపారు. అలాగే "సర్పంచ్ మాట వినొద్దు, మా మాటే వినాలి" అంటూ మండల అధికారులకు ఫోన్ ద్వారా ఒత్తిడి తీసుకువస్తున్నారని, దీని వల్ల గ్రామ అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతోందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు రావాల్సిన మౌలిక వసతులు, అభివృద్ధి పనులు రాజకీయ జోక్యాల కారణంగా నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా, ప్రస్తుతం "షాడో ఎమ్మెల్యే"గా వ్యవహరిస్తున్న వ్యక్తి గతంలో తన హత్యకు కుట్ర పన్నారని కూడా ఆయన ఆరోపించారు. ఈ విషయంపై తాను ఇప్పటికే సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినట్లు సర్పంచ్ ఆర్మీ రవి తెలిపారు. తన ప్రాణాలకు ముప్పు ఉందని, అయినప్పటికీ గ్రామ ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తానని అన్నారు. గ్రామపంచాయతీ వ్యవస్థను బలహీనపరిచే విధంగా జరుగుతున్న ఈ వ్యవహారాలపై ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విచారణ జరిపించాలని, ఎన్నికైన ప్రజాప్రతినిధులకు చట్టబద్ధమైన రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్‌లో గ్రూప్‌ల లొల్లి

*తల్లాడ, మే 23, (ప్రభాతవార్త)*

తల్లాడ మండల కాంగ్రెస్‌లో వర్గపోరు ముదిరింది. దీంతో శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాపా అప్పయ్య ఇంటి వద్ద పాత తరం కాంగ్రెస్ నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా కార్యక్రమానికి ముద్దునూరు, మల్లారం గ్రామాల సర్పంచ్‌లు యరమల రామ్మోహన్‌రెడ్డి, కటికి కిరణ్ కుమార్, గంగదేవిపాడు మాజీ చైర్మన్ తూము వీరభద్రరావు, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు అడపా అనిల్ చౌదరి, నారపోగు వెంకట్, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు తాము అనేక కష్టనష్టాలు ఎదుర్కొని ఆర్థికంగా నష్టపోయామని తల్లాడ సొసైటిని కాపా అప్పయ్యకు ఇవ్వాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ ప్రతిపాదించారు. స్థానిక ఎమ్మెల్యే భర్త దయానంద్ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నాయకులకే ప్రాధాన్యత ఇస్తున్నారని పార్టీ కోసం పనిచేసిన తమను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించినట్లు తెలిసింది. తల్లాడ మండలంలో పాత కాలం కాంగ్రెస్ నాయకులపై జరుగుతున్న అన్యాయాలపై ఉపముఖ్యమంత్రి భట్టికి ఫిర్యాదు చేయడంతో తాత్కాలికంగా సొసైటీచైర్మన్ ల ఎంపిక నిలిచిపోయిందని ఇటీవల సత్తుపల్లిలో తమకు అవమానం జరిగిందని, సమావేశంలో చర్చించినట్లు తెలిసింది. ఏది ఏమైనా కాంగ్రెస్‌లో గ్రూపుల లొల్లి రెండున్నర సంవత్సరాల నేపథ్యంలో నామినేటెడ్ పదవుల పుణ్యమా అంటూ ఒక్కసారే బహిర్గతమైంది.

**పాత కొత్త అంటూ కాంగ్రెస్ సమావేశాలు దేనికి...?**

పాత తరం కొత్త తరం అంటూ కాంగ్రెస్ నాయకులు సమావేశాలు ఎందుకు నిర్వహిస్తున్నారు అని కాంగ్రెస్ నాయకులు గణేశుల రవి సోషల్ మీడియా ద్వారా ప్రశ్నించారు. కాంగ్రెస్ అధిష్ఠానం మండల అధ్యక్షుడిని మార్చాలనే నేపథ్యంలో జరుగుతున్న పరిణామాలపై దయానంద్ సహకారంతో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై పాత తరం కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించడం చూస్తుంటే దయానంద్ కు మీరిచ్చే సహకారం ఇదేనా అని ప్రశ్నించారు.



## వ్యవసాయ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లకు మీటర్లు పెడితే తిరుగుబాటు తప్పదు

### రైతు సంఘం నేతలు బొంతు, తాతా హెచ్చరిక

*తల్లాడ, మే 23, (ప్రభాతవార్త)*

తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసే యత్నాల్లో భాగంగా వ్యవసాయ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లకు స్మార్ట్ మీటర్లు పెట్టే ఆలోచనలో ఉందని అదే అమలుచేస్తే రైతుల నుండి తీవ్ర ప్రతిఘటన



ఎదుర్కోవాల్సి వస్తుందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సీనియర్ నేత తాతా భాస్కర్‌రావు హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో రైతు సంఘం డివిజన్ సమావేశం డివిజన్ అధ్యక్షుడు నల్లమోతు మోహన్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన విద్యుత్ సంస్కరణ అమలుకు లోపబూయిష్టంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలుకు సిద్ధమవుతోందని, కేంద్ర ప్రభుత్వం మూడో విద్యుత్ పంపిణీ సంస్థ ఏర్పాటుకు అనుమతి ఇచ్చిందని తద్వారా ట్రాన్స్‌ఫార్మర్లకు స్మార్ట్ మీటర్లు పెట్టడానికి ప్రయత్నాలు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శీలం సత్యనారాయణరెడ్డి, అయినాల రామలింగేశ్వరరావు, కట్టా దర్గయ్య, అయిలూరి రామిరెడ్డి, పేరసాని వెంకటేశ్వరరావు, దొబ్బల సురేష్ పాల్గొన్నారు.

## దమ్మపేటలో నిప్పుల కొలిమిలా ఎండలు:

### రికార్డు స్థాయిలో 44 డిగ్రీల ఉష్ణోగ్రత

### భగభగలాడుతున్న భానుడు.. ఉక్కపోతతో బెంబేలెత్తుతున్న జనం

### అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు: వైద్యుల సూచన

*దమ్మపేట, మే 23, (ప్రభాతవార్త):*

దమ్మపేట మండల వ్యాప్తంగా ప్రచండ భానుడి ప్రతాపానికి ఎండలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. రోజురోజుకూ రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో మండల ప్రజలు అల్లాడిపోతున్నారు. ప్రస్తుత వాతావరణ వివరాల ప్రకారం.. దమ్మపేటలో శుక్ర, శనివారాల్లో అత్యధికంగా 44 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ సూచీలు స్పష్టం చేస్తున్నాయి. రాబోయే రెండు రోజుల్లో 'రోహిణి కార్తె' ప్రవేశిస్తుండటంతో ఎండల తీవ్రత మరింత పెరిగి, ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**తీవ్రమైన వడగాల్పులు రాత్రి వేళల్లోనూ ఉక్కపోత:**

పగటిపూట తీవ్రమైన వడగాల్పులు వీస్తుండటంతో సామాన్య జనం ఇళ్ల నుండి బయటకు రావడానికే భయపడుతున్నారు. రాత్రి వేళల్లో కూడా ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలుగా నమోదువుతుండటంతో ఉక్కపోత భరించలేకపోతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. అత్యవసరమైతే తప్ప ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఎవరూ బయటకు రావద్దని అధికారులు సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా అధికారులు తగిన ముందస్తు చర్యలు చేపట్టాలని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

**వైద్యుల ముఖ్యమైన సూచనలు జాగ్రత్తలు:**

ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు పైబడినందున దాహం వేయకపోయినప్పటికీ ప్రతి 30 నిమిషాలకు ఒకసారి మంచి నీరు తాగుతూ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవాలని, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణాలు, కొబ్బరినీళ్లు సేవించాలని, బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా కాటన్ దుస్తులు ధరించాలని, తలకు టోపీ, రుమాలు లేదా గొడుగును ఉపయోగించాలన్నారు. ఎండ తీవ్రత పెరిగితే ఫ్యాన్ గాలి కూడా వేడిగా వస్తుంది కాబట్టి వృద్ధులు, పిల్లలు చల్లటి ప్రదేశంలో సేదతీరాలి, వీలైతే కూలర్లు వాడటం మంచిదని తెలుపుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు త్వరగా డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంది కాబట్టి వారిపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వడగాల్పుల తీవ్రతను గమనించి, మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలిందిగా ప్రభుత్వ అధికారులు, వైద్య సిబ్బంది కోరుతున్నారు.







## పేదలకు అండగా పీఎస్ఆర్ ట్రస్ట్

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు వెల్లడి

*నేలకొండపల్లి, మే 23 (ప్రభాతవార్త):*

నిరుపేదల కుటుంబాలకు పీఎస్ఆర్ ట్రస్ట్ ఎల్లవేళలా అండగా ఉంటుందని నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు వెల్లడించారు. ఇటీవల నేలకొండపల్లి, ముజ్జుగూడెం, అనాసాగరం, నాచేపల్లి,సదాశివపురం, మంగాపురంతండా,అమ్మగూడెం గ్రామాల్లో వివిధ



కారణాలతో మృతి చెందిన 90 మంది మృతులను పురస్కరించుకొని శనివారం ఆయా గ్రామాల లోని బాధిత కుటుంబాలకు పీఎస్ఆర్‌ట్రస్ట్ ద్వారా ఒక్కో బాధిత కుటుంబానికి రూ.10వేలు చొప్పున ఆర్థిక సహాయంను కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనలతో మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటికే పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు పసుపులేటి శ్రీలత, పసుపులేటి ఉపేందర్, బొడ్డు బొందయ్య, మైసా శంకర్, నంబూరి రామారావు, మామిడి వెంకన్న, వేగినాటి లక్ష్మీనరసయ్య, జెర్రిపోతుల అంజని, గుడిబోయిన వెంకటేశ్వర్లు, కూరాకుల నాగేశ్వరరావు, తోట వాసు, రాయపూడి రోహిత్, వాకా శ్రీనాథ్, మన్నే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదానికి గురైన ఉపేందర్ కు తోటి స్నేహితులు ఆర్థిక సహాయం

*నేలకొండపల్లి, మే 23 (ప్రభాతవార్త):*

విద్యుత్ ప్రమాదానికి గురైన స్నేహితుడికి తోటి స్నేహితులు ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. తిరుమలాపురం గ్రామానికి చెందిన బానోతు ఉపేందర్ 201011 సంవత్సరంలో నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత



పాఠశాలలో పదవ తరగతి చదివాడు. కాగా, ఇటీవల బానోతు ఉపేందర్‌విద్యుత్ ప్రమాదానికి గురైయారు. ఈ విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు శనివారం తిరుమలాపురం గ్రామానికి వెళ్లి బానోతు ఉపేందర్ ను పరామర్శించారు. రూ.21,500 లు ఆర్థికసాయాన్ని స్నేహితుడికి అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ నగదు మొత్తాన్ని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్ చేతుల మీదుగా బాధితుడు బానోతు ఉపేందర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులు తోగటి గోవర్ధనచారి,రవి, కృష్ణ, వీరబాబు, అయోధ్యరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ వాల్యూ అప్డేషన్ వేగవంతం చేయాలి

**- ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ లోకేష్ కుమార్**

**- ఫామ్ 1,2,3,4 అప్డేషన్ త్వరితగతిన చేపట్టాలి**

కొత్తగూడెం, మే 23 ప్రభాతవార్త:





రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ వాల్యూ అప్డేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, అదేవిధంగా భూభారతి ఐజీఆర్ఎస్ పోర్టల్లో ఫామ్ 1, 2, 3, 4లకు సంబంధించిన అప్డేషన్ ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ ఆదేశించారు. హైదరాబాద్ నుండి రెవెన్యూ శాఖ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు తో కలిసి శనివారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మార్కెట్ వాల్యూ అప్డేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... జీవో నెంబర్ 44 ప్రకారం జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేసి మార్కెట్ వాల్యూ సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. భూ లావాదేవీలు, రిజిస్ట్రేషన్ వ్యవస్థలో పారదర్శకత పెంపుతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐడీఓసీ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్తో కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లావ్యాప్తంగా ఉన్న 379 రెవెన్యూ గ్రామాలలో మార్కెట్ వాల్యూ అప్డేషన్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భూభారతి, ఐజీఆర్ఎస్ అప్డేషన్లను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పద్మావతి, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఈ డిస్ట్రిక్ మేనేజర్ సైదేశ్వరరావు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుల నడి విరు స్తున్నా నరేంద్ర మోడీ ప్రభుత్వం

**కొత్తగూడెం టౌన్, మే 23 ప్రభాతవార్త:**

ఒక నెలలో మూడుసార్లు సామాన్యుల నడ్డి వేరిసే విధంగా పెట్రోల్ డీజిల్ పెంపుదల ఉందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి పెద్దబోయిన సతీష్ అన్నారు. ఈ సందర్భంగా ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ... పేద మధ్యతరగతి ప్రజల ఆర్థిక స్థితిగతులను పరిశీలించకుండానే ఒకే నెలలో మూడుసార్లు ఇంధన చమురు ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా దేశంలో ఉన్న ప్రజానీకం నరేంద్ర మోడీ వివరిస్తున్న తీరుపై ఆలోచించాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం సామాన్య పట్ల కాకుండా కార్పొరేట్ శక్తులకు ఆదాని అంబానీల ఆదాయం పెంచే విధంగా వివరిస్తున్న నరేంద్ర మోడీకి రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఇప్పటికే నిత్యవసర సరుకులు ఆకాశాన్ని అంటుతున్న వేళ సామాన్యులు మోటార్ సైకిల్ ఆటోవాలాలు తేలలేని పరిస్థితికి తీసుకు వస్తున్న నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు రాబోయే రోజులు దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు బాట పట్టక తప్పదని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. నరేంద్ర మోడీకి రాజకీయాలు ఎన్నికలు రాష్ట్రాల్ని తన గుప్పిట్లో పెట్టుకోవడం తప్ప ప్రజలకు అవసరమైన నిత్యవసర సరుకులను అందించే కార్మిక వర్గానికి కనీస వేతన అమలు. రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అమలు చేసే విధంగా చూసే ఆలోచనలు లేవని పేదోడిని ఇంకా పేదోడిగానే ఉండాలని ఆలోచనలు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉన్నదని ఈ విధానాలు మార్చుకోవాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీ గద్దె కరవక తప్పదని సందర్భంగా హెచ్చరించారు. యుద్ధం సాకతో పెంచుతున్న పెట్రోల్ డీజిల్ ధర పచ్చి బూట్కమణి సందర్భంగా వారు హెచ్చరించారు తక్షణమే పెంచిన పెట్రోల్ డీజిల్ నిత్యావసర సరుకులుతగ్గించాలని అన్నారు.

## వినోబానగర్ పరిధిలో ఉపాధి పనులు పరిశీలన

**- కూలీలకు మజ్జిగ, వాటర్ ప్యాకెట్స్ పంపిణీ**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 23:** మండల పరిధిలోని వినోబానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఏపీఓ రామారావు, గ్రామ పంచాయతీ సర్పంచ్ నవీన్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును, కూలీల హాజరును వారు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో ఎండల తీవ్రత విపరీతంగా పెరిగిపోయిందని, ఉష్ణోగ్రతలు సైతం రికార్డు స్థాయిలో చేరుకుంటున్న తరుణంలో కూలీలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఎండ తీవ్రత దృష్ట్యా పనులకు వచ్చే కూలీలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పని ప్రదేశంలో నీడ సౌకర్యం కల్పించుకోవాలని సూచించారు. ఉపాధి కూలీలు వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చల్లటి మజ్జిగ, రక్షి త తాగు నీటి ప్యాకెట్లను ఏపీఓ రామారావు, సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. మండుటెండలో తమ ఇబ్బందులను గుర్తించి మజ్జిగ పంపిణీ చేయడం పట్ల ఉపాధి హామీ కూలీలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, కూలీలు పాల్గొన్నారు.



# ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి...

**- జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, మే 23 ప్రభాతవార్త:**



ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆక్షన్ ప్లాన్లో భాగంగా జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 18 వ తేదీ నుండి 23 వరకు యువజనోత్సవ వారోత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని వివిధ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈనెల 4 న ఖమ్మంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన 105 మంది యువతీ యువకులకు జిల్లా కలెక్టర్ ప్రొవిజినల్ ఆఫర్ లెటర్లను అందజేశారు. యువత ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. యువత అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి బలమైన పునాది అని అన్నారు. అనంతరం సీఎం కప్ - 2026తో పాటు ఇతర క్రీడా పోటీలలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు, సమ్మర్ క్యాంపుల్లో విశేష ప్రతిభ ప్రదర్శించిన యువతకు జిల్లా కలెక్టర్ మెడల్స్ ప్రదానం చేసి అభినందించారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జిల్లా యువత ప్రతిభ చాటుకోవడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిపార్ట్మెంట్ ఆఫ్ టూరిజం రూపొందించిన "తెలంగాణ టూరిజం బ్రాండ్ కిట్ - తెలంగాణ జరూర్ ఆనా"ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక, పర్యాటక విశేషాలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో ఈ బ్రాండ్ కిట్ ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా యువతకు టూరిజం శాఖ అందిస్తున్న "సర్టిఫికేట్ కోర్స్ ఆన్ మ్యూజియాలజీ" మరియు "సర్టిఫికేట్ కోర్స్ ఆన్ ఆర్కియాలజీ" కోర్సుల గురించి కలెక్టర్ వివరించారు. టూరిజం రంగంపై ఆసక్తి ఉన్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందవచ్చని సూచించారు. కోర్సులకు సంబంధించిన పూర్తి వివరాల కోసం కోఆర్డినేటర్ డా. పి. నాగరాజు (డీడీ, మ్యూజియమ్స్)ను ఫోన్ నెంబర్లు 9849905722, 9849905723 ద్వారా లేదా మెయిల్ ద్వారా సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి యం. పరంధామ రెడ్డి, జీఎం డిఐసి మధుసూదన్ రెడ్డి, పిఐఓ పృథ్వి, ప్రశాంతి నగర్ సర్పంచ్ లైలా, శ్రీ రామచంద్ర డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ పద్మ, వైస్ ప్రిన్సిపాల్ వనజ క్రీడ కోచ్ లు: అబ్దుల్ నబి, కాశి హుస్సేన్, నాగేశ్వర్ రావు, లగడపాటి రమేష్, వై.వి. శ్రీనివాస్, డానియల్ రాంబాబు, నవీన్, గిరి ప్రసాద్, నాగేంద్ర, జగన్నాథ్, పాపరాజు, శ్రీనివాస్, నాగ శివాజీ, మల్లికార్జున్, ప్రమీల, రవి కిరణ్, అఖిల్, కార్యాలయ సిబ్బంది తిరుమలరావు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ అఫ్ కొత్తగూడెం మిలీనియం ఔదార్యం...

**కొత్తగూడెం టౌన్, మే 23 ప్రభాతవార్త:**

లయన్స్ క్లబ్ అఫ్ కొత్తగూడెం మిలీనియం ఆధ్వర్యంలో పేద విద్యార్థినిలకు సైకిళ్ళ పంపిణీ, వికలాంగులకు ట్రైసైకిల్ పంపిణి కార్యక్రమాన్ని రామవరం సుభాష్ చంద్రబోస్ నగర్ తెలంగాణ శెట్టిబలిజ సంఘ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గవర్నర్ లయన్ మదన్ మోహన్ రేపాల, ఎఫ్వీడీజీ ఎలెక్ట్ లయన్ సతీష్ కుమార్ కోడే, ఎస్వీడీజీ ఎలెక్ట్ లయన్ వెంకటేశ్వర రావు గుడిపూరి, ఖమ్మం జిల్లా నుండి లీడ్ ఫోర్స్ లయన్ గోపాల్ రెడ్డి పోరెడ్డి, లయన్ డాక్టర్ బాలయ్య, లయన్ ఏ. డాక్టర్ రాఘవ రెడ్డి, లయన్ లక్ష్మీ నారాయణ వెంపటి, లయన్ మురళీధర్ రావు మోత్కూరి, లయన్ డాక్టర్ మురళి కృష్ణ కాపా, లయన్ కృష్ణా రావు దారా, లయన్ కోటేశ్వర్ రావు అమృతపల్లి, జీఏటీ కోఆర్డినేటర్లు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ బొక్క శ్రీనివాస్, ట్రెజరర్ పగడాల నగేష్, డిస్ట్రిక్ట్ జాయింట్ ట్రెజరర్ లయన్ సత్యనారాయణ, ఆర్సీ లైయిన్ సత్యనారాయణ, లయన్ రాయల శాంతయ్య, లయన్ మండల రాజేశ్వరరావు, లయన్ మోహన్, లయన్ నక్క, లయన్ బాబురావు, లయన్ శరత్ బాబు, లయన్ బిట్టు గోవర్ధన్ ఇతర లయన్ మిత్రులు పాల్గొన్నారు.

